

కూటమికి మహిళా సాధికారతపై చిత్తశుద్ధి ఏదీ?

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



ఆలయాలను అపవిత్రం చేస్తే రేవంత్, కేటీఆర్ ఎందుకు స్పందించడం లేదు..

సంపుటి : 03 సంచిక : 331 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 15-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


### మెడికల్ కాలేజీల పీపీపీని వ్యతిరేకిస్తూ

## జీవో కాపీలను దగ్ధం చేశాం.

### దగాకోరు కూటమి వచ్చింది..చీకటిని తెచ్చింది

సంక్రాంతి పండుగతో పాటు ఎప్పుడు తన విమర్శలు, సెటైర్లతో వార్తలో నిలిచే వైసీపీ నాయకుడు ఈసారి తనదైన శైలిని ప్రదర్శించారు.

ఆంధ్రప్రదేశ్ వైసీపీ లో తనకంటూ ముద్ర వేసుకున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు




సంక్రాంతి పండుగతో పాటు ఎప్పుడు తన విమర్శలు, సెటైర్లతో వార్తలో నిలిచే వైసీపీ నాయకుడు ఈసారి తనదైన శైలిని ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ వైసీపీ లో తనకంటూ ముద్ర వేసుకున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు ఈ సంక్రాంతికి మిగతా 2లో

### తమిళ సంస్కృతిపై కేంద్రం దాడి జరుపుతోంది



తమిళ స్టార్ హీరో విజయ్ నటించిన 'జన నాయగన్ల ) చిత్రం సెన్సార్‌కు నోచుకోకుండా వాయిదా పడటంతో తమిళనాట రాజకీయ దుమారం రేగుతోంది.

దీనిపై లోక్‌సభలో విపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఒక ట్వీట్‌లో స్పందించారు.

చెన్నై: తమిళ స్టార్ హీరో విజయ్ నటించిన 'జన నాయగన్ల )

### జగన్ వారిని రోడ్డున పడేస్తే..

## మేము వారిలో ఆనందం నింపాం

### రైతుల ఖాతాల్లో 10 వేల కోట్లు

అన్నదాతకు నిజమైన సంక్రాంతి

వైసీపీ హయాంలో కొన్నది 10 శాతమే

మేం 41.27 లక్షల టన్నుల ధాన్యం కొన్నాం

రికార్డు సృష్టించటం కూటమికే సాధ్యం

24 కాదు... 4 గంటల్లోనే నగదు జమ

అమరావతిపై విష ప్రచారం మానాలి: మంత్రి మనోహర్



"రైతులను జగన్ అప్పులపాలుచేసి రోడ్డున పడేస్తే.. మేం రైతన్న ఇంట సంక్రాంతి శోభను తెచ్చాం. వైసీపీ హయాంలో రైతుల కష్టాన్ని దళారులు, ఆ పార్టీ నాయకులు దోచుకుంటే మిగతా 2లో

## అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ సరికాదు: జగ్గారెడ్డి



- మహిళా ఐఏఎస్ అధికారిపై అసభ్యకర కథనాలు ప్రసారం చేసిన కేసులో ఓ వార్తా సంస్థ ఇన్ పుట్ ఎడిటర్, ఇద్దరు జర్నలిస్టులను సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.
- దీనిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పందిస్తూ.. జర్నలిస్టుల అరెస్ట్‌ను వెంటనే ఆపాలంటూ సీపీ సజ్జనార్, డీజీపీ శివధర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యారెక్టర్‌ను దెబ్బతీస్తూ మీడియాలో వచ్చిన అసత్య కథనాలను తాను ఇప్పటికే ఖండించినట్లు తెలిపారు.

మహిళా ఐఏఎస్ అధికారిపై అసభ్యకర కథనాలు ప్రసారం చేసిన కేసులో ఓ వార్తా సంస్థ ఇన్ పుట్ ఎడిటర్, ఇద్దరు జర్నలిస్టులను సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. దీనిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మిగతా 2లో

### కొత్త కాంతులను మోసుకొచ్చే

## సంక్రాంతి కావాలి.

### 18న ఏదులాపురంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

### మున్సిపాలిటిలో అభివృద్ధి పనుల ప్రారంభానికి హాజరు

### నిరంతరం నేర్చుకోవడమే అతిపెద్ద విజయ రహస్యం: రేవంత్

తెలుగు ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ మేరకు ఇవాళ ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు.

భోగ భాగ్యాలను ప్రసాదించే భోగి, కొత్త కాంతులను మోసుకొచ్చే సంక్రాంతి పండుగలను ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సీఎం ఆకాంక్షించారు.

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకం రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి చేరాలనేదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

రైతులు, సామాన్యుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

తెలంగాణ రాష్ట్రం కేవలం వ్యవసాయంలోనే కాకుండా.. పరిశ్రమలు, ఉత్పత్తి, సేవా రంగాల్లో కూడా తిరుగులేని పురోగతిని సాధిస్తుందని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

'తెలంగాణ రైజింగ్-2047' విజన్‌ను సాకారం చేసి, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన వివరించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహాసభల్లో పాల్గొననున్నారు.



భోగ భాగ్యాలను ప్రసాదించే భోగి, కొత్త కాంతులను మోసుకొచ్చే సంక్రాంతి పండుగలను ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సీఎం ఆకాంక్షించారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకం రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి చేరాలనేదే తమ ప్రభుత్వ

తెలుగు ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఇవాళ ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రైతులు, సామాన్యుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. మిగతా 2లో

### మా ఆత్మగౌరవంపై దెబ్బ కొడితే చూస్తూ ఊరుకోం



- తెలంగాణ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా చేయాలని భావించింది.
- ఈ క్రమంలోనే సికింద్రాబాద్‌ను విభజించాలని సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా వ్యతిరేకించారు.
- అంతటితో ఆగకుండా సికింద్రాబాద్‌ను ముక్కలు చేయాలని చూస్తే నిన్ను ముక్కలు చేస్తాం అని సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించారు.

తెలంగాణ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా చేయాలని భావించింది. ఈ క్రమంలోనే సికింద్రాబాద్‌ను విభజించాలని సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా వ్యతిరేకించారు. అంతటితో ఆగకుండా సికింద్రాబాద్‌ను మిగతా 2లో

## ప్రజలపై భారం తగ్గిస్తాం

గృహ, ఆరోగ్య సంరక్షణ ఖర్చుల తగ్గింపునకు కొత్త చర్యలు ప్రకటించిన ట్రంప్

సింగిల్-ఫ్యామిలీ ఇళ్లను పెద్ద సంస్థలు కొనకుండా నిషేధం విధిస్తామని వెల్లడి



అమెరికాలో పెరుగుతున్న జీవన వ్యయాన్ని తగ్గించేందుకు తమ ప్రభుత్వం నూతన చర్యలు చేపడుతోందని అమెరికా మిగతా 2లో

### ఇరాన్‌లో ఆగని రక్తపాతం:

## ట్రంప్, నెతన్యాహూలే అసలు హంతకులు

నిరసనల్లో 2,400 మందికి పైగా మృతి.. 18 వేల మంది అరెస్ట్

నిరసనకారులను ఉరితీస్తే తీవ్ర పరిణామాలు తప్పవని ట్రంప్ హెచ్చరిక



ఇరాన్‌లో రోజురోజుకూ ముదురుతున్న అంతర్గత నిరసనలు ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య దౌత్య పరమైన యుద్ధానికి దారితీశాయి. దేశంలో కొనసాగుతున్న హింసాత్మక అణిచివేతలో మిగతా 2లో

### రైలుపై పడిన క్రేన్.. 22 మంది మృతి, 30 మందికి గాయాలు

థాయ్‌ల్యాండ్‌లో ఉదయం రైలు ప్రమాదం జరిగింది. బ్యాంకాక్ నుంచి ఈశాన్య దిశగా వెళ్తున్న ఓ రైలుపై క్రేన్ పడింది.



బ్యాంకాక్: థాయ్‌ల్యాండ్‌లో ఉదయం రైలు ప్రమాదం జరిగింది. బ్యాంకాక్ నుంచి ఈశాన్య దిశగా వెళ్తున్న ఓ రైలుపై క్రేన్ పడింది. ఓ బోగీపై క్రేన్ పడిపోవడంతో.. మిగతా 2లో

## ప్రజల ఆస్తులపై జగన్ బొమ్మ వేసుకున్నారు



- గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రతి దానిపై పార్టీ రంగులు.. తమ నేత బొమ్మలు వేయడం పరిపాటిగా ఉండేది.
- చివరకు ప్రజల ఆస్తులపై కూడా జగన్ బొమ్మను వేశారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.

గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రతి దానిపై పార్టీ రంగులు.. తమ నేత బొమ్మలు వేయడం పరిపాటిగా ఉండేది. మిగతా 2లో

ప్రతి ఒక్కరినీ పలకరించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్

రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం 81వ రోజుకు చేరుకుంది.

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలోని తన నివాసంలో భోగి పండుగ రోజున (బుధవారం) ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు.

పండుగ పూట ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ను కలిసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు

ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన లోకేశ్, వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విన్నారు

ప్రజాదర్బార్‌లో ప్రధానంగా భూ వివాదాలు, ఉద్యోగ సమస్యలు, స్థానిక అవసరాలపై వినతులు వెల్లువెత్తాయి.

అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం బసినికొండ గ్రామానికి చెందిన పత్తి శివకుమార్, తమకు వారసత్వంగా సంక్రమించిన 1.83 ఎకరాల భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేశారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

### భోగి వేళ... నారావారిపల్లెలో మంత్రి లోకేశ్

## 81వ రోజు ప్రజాదర్బార్

### పెద్దఎత్తున తరలివచ్చి వినతులు సమర్పించిన ప్రజలు

### భూ వివాదాలు, ఉద్యోగ సమస్యలు, టీటీడీ విధానాలపై పలు విజ్ఞప్తులు

### అందిన వినతులను పరిశీలించి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ

ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన లోకేశ్, వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విన్నారు.



రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం 81వ రోజుకు చేరుకుంది. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలోని మిగతా 2లో

## స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబే ప్రధాన దోషి



- స్కిల్ కేసులో సాక్ష్యాలు బలంగా ఉన్నాయని.. చంద్రబాబే ఈ కేసులో ప్రధాన దోషి అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి అన్నారు.
- సీఐడీ పక్కా ఆధారాలు సేకరించిందని.. రూ.372 కోట్లు పక్కదారి పట్టినట్టు సాక్ష్యాలు కూడా ఉన్నాయని.. అలాంటి కేసును కొట్టేయటం విడ్డూరం అని సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. మిగతా 2లో

# ప్రజలపై భారం తగ్గిస్తాం

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. గృహ, ఆరోగ్య సంరక్షణ, వినియోగదారుల ఖర్చులను తగ్గించడమే లక్ష్యంగా పలు కీలక ప్రతిపాదనలను ఆయన ఆవిష్కరించారు. తగ్గుతున్న ఇంధన ధరల ప్రభావంతో పాటు మార్ట్‌గేజ్‌లు, క్రెడిట్ కార్డులు, ఔషధాల ధరల విషయంలో ప్రతిపాదిత మార్పులను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.డెట్రాయిట్ ఎకనామిక్ క్లబ్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ట్రంప్ ప్రసంగించారు. ప్రజల జీవన వ్యయాన్ని తగ్గించడం తమ ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. తగ్గుతున్న ఇంధన ధరలే ఇతర ధరల తగ్గుదలకు ప్రధాన కారణమని ఆయన వాదించారు. "దేశంలోని 17 రాష్ట్రాల్లో గ్యాసోలిన్ ధర గ్యాలన్‌కు వి2.50 కంటే తక్కువకు పడిపోయింది. చాలా చోట్ల ఇది వి2 లోపే ఉంది. గ్యాసోలిన్ ధరలు తగ్గినప్పుడు, అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయి" అని ఆయన వివరించారు.గృహ కొనుగోలును మరింత అందుబాటులోకి తీసుకురావడంపై తమ ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ట్రంప్ తెలిపారు.

## ఇరాన్‌లో ఆగని రక్తపాతం: ట్రంప్, నెతన్యాహూలే అసలు హంతకులు

వేలాది మంది ప్రాణాలు కోల్పోతుండగా.. ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి అలీ లారీజానీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ప్రజలను పొట్టనబెట్టుకుంటున్న అసలైన హంతకులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెన్జమిన్ నెతన్యాహూలేనని ఆయన ధ్వజమెత్తారు. వాషింగ్టన్, టెల్ అవీవ్‌లే ఈ అల్లర్లను వెనకుండి నడిపిస్తున్నాయని ఆయన సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు.ఇరాన్‌లో ఆర్థిక సంక్షోభం, రాజకీయ అణచివేతకు వ్యతిరేకంగా మొదలైన నిరసనలు ఇప్పుడు ప్రభుత్వ ఉనికికే సవాలుగా మారాయి. హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్ న్యూస్ ఏజెన్సీ గణాంకాల ప్రకారం ఇప్పటివరకు జరిగిన హింసలో 12 మంది మైనర్లు సహా మొత్తం 2,403 మంది మరణించారు. సుమారు 18,137 మందిని భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. నిరసనకారుల మరణాలపై ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ స్పందిస్తూ దేశంలో చాలా మంది 'అమరవీరులు' అయ్యారని తొలిసారిగా అంగీకరించింది.

## రైలుపై పడిన క్రేన్.. 22 మంది మృతి, 30 మందికి గాయాలు

ఆ రైలు పట్టాలు తప్పింది. ఆ బోగీలో ఉన్న ప్రయాణికుల్లో 22 మంది మృతిచెందారు. సుమారు 30 మంది గాయపడ్డారు.నాకాన్ రచ్చసీమ ప్రావిన్సులోని సిఖోయి జిల్లాలో ఈ ఘటన జరిగింది. ఉబాన్ రచ్చతాని ప్రావిన్సుకు ఆ రైలు వెళ్తున్నది. హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు కోసం పనిచేస్తున్న భారీ క్రేన్.. ప్యాసింజర్ రైలుపై పడింది. ఈ ఘటన వల్ల రైలు పట్టాలు తప్పింది. ఆ తర్వాత అగ్ని అంటుకున్నది. ప్రస్తుతం మంటల్ని ఆర్పేశారు. రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు.థయ్‌లాండ్‌లో నేటి(బుధవారం) ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. బ్యాంకాక్ నుంచి ఉబోన్ రాట్చథనీ వెళ్తున్న ఒక ప్యాసింజర్ రైలుపై భారీ క్రేన్ ఒక్కసారిగా తెగిపడింది. బ్యాంకాక్‌కు 230 కిలోమీటర్ల దూరంలో ఉన్న నఖోన్ రాట్చసిమా ప్రావిన్స్‌లోని సిఖియు జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 9:00 గంటలకు ఈ ఘటన జరిగింది. క్రేన్ కూలిన ధాటికి రైలు పట్టాలు తప్పడమే కాకుండా, మంటలు కూడా చెలరేగాయని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో 22 మంది మృతిచెందారని ప్రాథమికంగా తెలుస్తోంది. ప్రమాదానికి గల కారణాలను విశ్లేషించిన అధికారులు.. ఆ ప్రాంతంలో జరుగుతున్న హై-స్పీడ్ రైలు వంతెన నిర్మాణ పనులే ఈ ప్రమాదానికి దారి తీశాయని తెలిపారు. నిర్మాణంలో ఉన్న వంతెన వద్ద క్రేన్ అదుపు తప్పి కదిలే రైలుపై పడటంతో ఈ ఘోర ప్రమాదం సంభవించిందన్నారు. థయ్ ప్రభుత్వం తన అధికారిక 'ఎక్స్'ఖాతా ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. సిఖియు ప్రాంతంలో రైలు పట్టాలు తప్పి, మంటలు వ్యాపించాయని, ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారని తెలిపింది.

## అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ సరికాదు: జగ్గారెడ్డి

జగ్గారెడ్డి స్పందిస్తూ.. జర్నలిస్టుల అరెస్టను వెంటనే ఆపాలంటూ సీపీ సజ్జనార్, డీజీపీ శివధర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యారెక్టర్‌ను దెబ్బతీస్తూ మీడియాలో వచ్చిన అసత్య కథనాలను తాను ఇప్పటికే ఖండించినట్లు తెలిపారు. వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీస్తూ నాయకులు, అధికారులపై మీడియాలో ఇష్టానుసారంగా కథనాలను ప్రసారం చేయడం మంచి సంప్రదాయం కాదన్నారు.మీడియా అనుసరించే ఇలాంటి చర్యలు నాయకులు, అధికారులు సహా ఎవరికైనా ఇబ్బందే అని.. ఈ విషయాన్ని అందరూ ఖండించాల్సిందే అని ఆయన చెప్పుకొచ్చారు.

## మా ఆత్మగౌరవంపై దెబ్బ కొడితే చూస్తూ ఊరుకోం

ముక్కలు చేయాలని చూస్తే నిన్ను ముక్కలు చేస్తాం అని సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అనంతరం, తలసాని వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తన వ్యాఖ్యలపై తలసాని తాజాగా స్పందించారు. సాక్షితో మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ..'సీఎం రేవంత్‌పై చేసిన వ్యాఖ్యలను విత్‌డ్రా చేసుకోవడంతో నాకేమీ అభ్యంతరం లేదు. ఆవేశంలో ఉన్నప్పుడు కొన్ని మాటలు అలా వస్తాయి. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తులను గౌరవించే వ్యక్తిని నేను. సికింద్రాబాద్ ప్రాంతం మా ఎమోషన్. సికింద్రాబాద్‌ను మార్చట్లేదు అనుకుంటూనే ఇక్కడి ప్రాంతాలన్నీ మల్కాజ్‌గిరిలో కలుపుతున్నారు. పదవిలో ఉన్నామని ఇష్టమొచ్చినట్లు చేస్తే ప్రజలు బుద్ధి చెబుతారు.గతంలో కేసీఆర్ శాస్త్రీయంగా జిల్లాల విభజన చేసి పోలీసు కమిషనరేట్లు చేశారు. ఇప్పుడు ఏ పోలీసు స్టేషన్ ఎవరికీ వస్తుందో అర్థం కానీ పరిస్థితి ఉంది.

## స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబే ప్రధాన దోషి

స్కిల్ కేసులో సాక్ష్యాలు బలంగా ఉన్నాయని.. చంద్రబాబే ఈ కేసులో ప్రధాన దోషి అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి అన్నారు. ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సీఐడీ పక్కా ఆధారాలు సేకరించిందని.. రూ.372 కోట్లు పక్కదారి పట్టినట్టు సాక్ష్యాలు కూడా ఉన్నాయని.. అలాంటి కేసును కొట్టేయటం విడ్డూరం అని సతీష్‌రెడ్డి పేర్కొన్నారు."చంద్రబాబే తన కేసుకు తానే క్లీన్ చిట్ ఇచ్చుకోవటం దారుణం. ప్రభుత్వంలో ఉండి మాఫీ చేసుకోవడం అభ్యంతరకరం. చంద్రబాబు కేసును ఎదుర్కొని తాను నిర్దోషినని నిరూపించుకోవాలి. అంతేగానీ ఇలా కేసును నీరు గార్చటం సబబు కాదు. దీనిపై మా పార్టీ తరఫున న్యాయ పోరాటం చేస్తాం.

## ప్రజల ఆస్తులపై జగన్ బొమ్మ వేసుకున్నారు

చివరకు ప్రజల ఆస్తులపై కూడా జగన్ బొమ్మను వేశారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి వేడుకలను తన కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై ఆరోపణలు వేశారు. మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని పీపీపీ పద్ధతిలో ఏర్పాటు చేయడాన్ని ఆ పార్టీ వ్యతిరేకిస్తూ జీఓ ప్రతులను భోగి మంటల్లో వేయడాన్ని తప్పుబట్టారు. మెడికల్ కాలేజీలను పీపీపీలో నిర్మించే జీఓలను వైసీపీ ప్రభుత్వమే తీసుకొచ్చిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీఓలను ఆ పార్టీ నేతలు కాల్చివేస్తున్నారని విమర్శించారు. పట్టాదారుల పాసు పుస్తకాలపై గత పాలకులు జగన్ బొమ్మను వేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ బొమ్మను తొలగించి రాజముద్రతో ఉన్న పాస్ పుస్తకాలను జారీ చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో విజయవాడ నగరం అభివృద్ధికి నోచుకోలేదన్నారు.

## కూటమికి మహిళా సాధికారతపై చిత్తశుద్ధి ఏదీ?

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లవుతున్నా మహాశక్తి పథకానికి అతీగతిలేదని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఈమేరకు ఆమె ఓ ప్రకటన చేశారు. 'పండుగల పేరుతో కాలయాపన తప్ప మహిళా సాధికారతపై సీఎం చంద్రబాబుకు కమిట్మెంట్ లేదు. ఆడబిడ్డ నిధి పేరుతో కోటిన్నర మంది రాష్ట్ర మహిళలకు సీఎం చంద్రబాబు చేసింది ఘరానా మోసమే. నెలకిచ్చే రూ.15,000కు గాను రూ.50,000 ఆదాయం వచ్చే మార్గం చూపుతామన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఆడబిడ్డ నిధి ప్రధాన హామీ. ఈ పథకాన్ని రెండేళ్లుగా అమలు చేయకుండా సూపర్ సిక్స్, సూపర్‌హిట్ అని చెప్పుకోవడానికి కూటమికి సిగ్గుండాలి. ఇష్టమొచ్చినప్పుడు అమలు చేసేవి ఎన్నికల హామీలు కావు. మహాశక్తి పథకాన్ని తక్షణమే అమలు చేయాలి' అని షర్మిల డిమాండ్ చేశారు.

## ఆలయాలను అపవిత్రం చేస్తే రేవంత్, కేటీఆర్ ఎందుకు స్పందించడం లేదు..

హిందూ మతంపై, హిందూ ఆలయాలపై దాడులు, అపవిత్ర పనులు జరుగుతుంటే హిందువులు స్పందించరా అని ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. మల్కాజిగిరిలోని కట్టమైసమ్మ ఆలయం వద్ద ఇటీవల జరిగిన ఓ అపవిత్ర సంఘటనపై ఆయన మంగళవారం కట్టమైసమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి మాట్లాడుతూ నిత్యం హిందూ దేవాలయాలపై హిందువులపై జరుగుతున్న అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి.తాను హిందువునేనని తనకు దేవుళ్లంటే ప్రేమ ఉందని చెప్పుకుంటున్న సీఎం రేవంత్‌రెడి, కేటీఆర్ స్పందించారా అంటూ ప్రశ్నించారు. హిందువుల ఆలయాల వద్దకే ఎందుకు వస్తున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు క్యానం రాజ్యలక్ష్మి, సునీతచంద్రశేఖర్‌యాదవ్, ఆలయ కమిటీ ప్రతినిధి మండల రాధ కృష్ణాయాదవ్, బక్కనాగరాజు లతో పాటు పలువురు హిందువులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున హిందువులు హాజరయ్యారు.

# కొత్త కాంతులను మోసుకొచ్చే సంక్రాంతి కావాలి.

తెలంగాణ రాష్ట్రం కేవలం వ్యవసాయంలోనే కాకుండా.. పరిశ్రమలు, ఉత్పత్తి, సేవా రంగాల్లో కూడా తిరుగులేని పురోగతిని సాధిస్తుందని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. 'తెలంగాణ రైజింగ్-2047' విజన్‌ను సాకారం చేసి, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన వివరించారు. ఇక తెలుగు సంప్రదాయాలు, సంస్కృతి ప్రతిబింబించేలా ప్రజలందరూ ఈ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం కోరారు. ముఖ్యంగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా పతంగులు ఎగురవేసే సమయంలో పిల్లలు, పెద్దలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలకు తావులేకుండా పండుగను ఆస్వాదించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహాసభల్లో పాల్గొననున్నారు. అదేరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.25 కోట్లతో నూతనంగా నిర్మించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్, రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాల ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా రూ.108 కోట్లతో నిర్మించబోయే జేఎన్‌టీయూ భవన నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు.అనంతరం బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. అందులో భాగం గా మద్దులపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీపీ సునీల్‌దత్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ హరినాదబాబులు మంగళవారం పరిశీలించారు.తాను డాక్టర్‌ను కాదు.. కానీ సోషల్ డాక్టర్‌నని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హెచ్ఐసీసీలో ఫెలోస్ ఇండియా కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్‌లో ఫెలోస్ ఇండియా కాన్ఫరెన్స్ జరగడం సంతోషమన్నారు."భారతదేశంతో పాటు ఆగ్నేయాసియా దేశాల నుంచి 500 మందికి పైగా యువ కార్డియాలజిస్టులు వచ్చారు. మీరంతా సక్సెస్ ఫుల్ కార్డియాలజిస్టులు. అయినా మీ నాలెడ్జ్‌ని ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేసుకోవడంతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఈ కాన్ఫరెన్స్ కు వచ్చారు. నిరంతరం నేర్చుకోవడమే అతిపెద్ద విజయ రహస్యం" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.కొత్త విషయాలను తెలుసుకోవడం, నైపుణ్యాన్ని పెంచుకోవడం మానేస్తే మీ కెరీర్‌కు ముగింపు పలికినట్లే. ఈ కాన్ఫరెన్స్ హైదరాబాద్‌లో జరగడం ఎంతో గర్వకారణం. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాలలో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. చాలా మంది డాక్టర్లు అవ్వాలనుకున్నా అందుకు అర్హత సాధించలేరు. మీరంతా సమాజంలో ఒక ప్రత్యేక గ్రూప్. డాక్టర్లు ప్రాణాలు కాపాడతారని మేం బలంగా నమ్ముతాం. మనుషులపట్ల, సమాజం పట్ల మీ బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దు.ప్రజల ఆరోగ్య సంరక్షణకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ప్రజల ప్రయోజనాల కోసం మా పాలసీని మెరుగుపరచడానికి మీలాంటి వైద్యులతో కలిసి పనిచేయడానికి మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం. ఆ దిశగా మీ సలహాలు, సూచనలు ఇచ్చి మాకు సహకరించండి. విజ్ఞానం, సాంకేతికత ప్రపంచాన్ని చాలా వేగంగా మారుస్తున్నాయి. క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇతర సాంకేతికతలతో ఆరోగ్య సంరక్షణ హై టెక్నాలజీతో ముడిపడి ఉంది. అందుకే లేటెస్ట్ టెక్నాలజీ పై మిమ్మల్ని మీరు అప్ గ్రేడ్ చేసుకోండి.. కానీ ప్రజల నాడిని పట్టుకోవడం మరిచిపోవద్దు.ఈ మధ్య కాలంలో గుండె జబ్బులతో చాలా మంది చనిపోతున్నారని మీకు తెలుసు. గుండె జబ్బులను నివారించే మిషన్‌లో మనమందరం భాగస్వాములం అవుదాం. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు మనమందరం కలిసి పనిచేద్దాం. విద్యార్థులకు సీపీఆర్ నేర్పించడానికి మీరు స్వచ్ఛందంగా ముందుకు రాగలిగితే.. మన దేశంలో చాలా మంది ప్రాణాలను కాపాడగలం. క్వాలిటీ ఆఫ్ హెల్త్ కేర్ గురించి అంతా కృషి చేయాలని మీ అందరినీ కోరుతున్నా. ఆరోగ్య సంరక్షణలో మనం వరల్డ్ బెస్ట్ అవ్వాలని, ప్రతి ఒక్కరూ ఉత్తమ వైద్యుడిగా ఎదిగేందుకు ప్రయత్నించాలి" అని రేవంత్ అన్నారు.

# భోగి వేళ... నారావారిపల్లెలో మంత్రి లోకేశ్ 81వ రోజు ప్రజాదర్బార్

తన నివాసంలో భోగి పండుగ రోజున (బుధవారం) ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. పండుగ పూట ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ను కలిసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన లోకేశ్, వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విన్నారు.ప్రజాదర్బార్‌లో ప్రధానంగా భూ వివాదాలు, ఉద్యోగ సమస్యలు, స్థానిక అవసరాలపై వినతులు వెల్లువెత్తాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం బసినికొండ గ్రామానికి చెందిన పత్తి శివకుమార్, తమకు వారసత్వంగా సంక్రమించిన 1.83 ఎకరాల భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేశారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. అలాగే, రామసముద్రం మండలం బలిజపల్లికి చెందిన కె. పార్వతి, తమ రెండెకరాల భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.మరోవైపు, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కు సంబంధించిన పలు అంశాలపై కూడా మంత్రికి విజ్ఞప్తులు అందాయి. తిరుమలలో అంగప్రదక్షణ కోసం ప్రస్తుతం ఉన్న ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి, భక్తుల సౌలభ్యం కోసం గతంలో మాదిరిగా ఆఫ్‌లైన్ టోకెన్లు జారీ చేయాలని 'తిరుమలలో అంగప్రదక్షణ భక్తబృందం' ప్రతినిధులు కోరారు. అదేవిధంగా, టీటీడీలో సొసైటీ విధానంలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇతర ఉద్యోగులతో సమానంగా వైద్య సదుపాయం, శ్రీవారి దర్శనం కల్పించాలని సిబ్బంది విన్నవించుకున్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు కోల్పోయిన వారు సైతం తమ గోడును మంత్రి లోకేశ్ ముందు వెళ్లబోసుకున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగంలో తొలగించిన 160 మంది కాంట్రాక్ట్, పార్ట్‌టైమ్ సూపర్‌వైజర్లకు తిరిగి ఉద్యోగావకాశం కల్పించాలని ఏపీ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ కాంట్రాక్ట్ సూపర్‌వైజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న 150 ఎస్టీ ఎరుకల కుటుంబాలకు ఒకేచోట ఇళ్ల స్థలాలు కేటాయించాలని శ్రీ వేంకటేశ్వర ఎస్టీ ఎరుకల సంఘం విజ్ఞప్తి చేసింది. చిత్తూరు జిల్లా నింద్ర మండలం కచ్చరావేడు గ్రామంలో దళితులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని స్థానికులు కోరారు.అందిన ప్రతి వినతిని ఓపికగా పరిశీలించిన మంత్రి లోకేశ్, సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం ప్రజలు, కార్యకర్తలతో కలిసి ఫోటోలు దిగారు.నిత్యం ఇటు పార్టీ కార్యకలాపాలు, అటు పాలనా కార్యక్రమాలతో తీరిక లేకుండా గడిపే సీఎం చంద్రబాబు మంగళవారం దానికి భిన్నంగా కనిపించారు. సంక్రాంతి నేపథ్యంలో కుటుంబంతో కలసి స్వగ్రామంలో సేదదీరారు. నేతలతో పాటు ఆప్తులనూ కలిసి పలకరించారు. సతీమణి, కుమారుడు, కోడలు, మనవడు, ఇతర బంధువులతో కలసి ఉత్సాహంగా సంక్రాంతి ముందస్తు వేడుకల్లో పాల్గొన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలోని తన నివాసానికి సోమవారం రాత్రి చంద్రబాబు చేరుకున్నారు. మంగళవారం ఉదయం అక్కడి టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు సంక్రాంతి సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించే ముగ్గులు వేశారు. చంద్రబాబు ఆ ముగ్గులను పరిశీలించి, మహిళలు, యువతులను అభినందించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే చంద్రబాబు నివాసం ఎదుట మైదానంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. సీఎం దంపతులు, మంత్రి లోకేశ్ దంపతులు, ఇతర సన్నిహిత బంధువులు పోటీలను పరిశీలించారు. బ్యాలెన్స్ వాకింగ్, కోడి పందేలు (కత్తిలేని), త్రీ లెగ్ రేస్, గ్లాస్ అండ్ బెలూన్ రన్, పొటాటో గేదరింగ్, గన్నీ బ్యాగ్ రేస్, మ్యూజికల్ చెయిర్స్, లెమన్ అండ్ స్పూన్, టెయిల్ పికింగ్, సెల్ఫ్ డిఫెన్స్ వంటి పోటీలలో చుట్టుపక్కల గ్రామాల స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి సీఎం దంపతులు బహుమతులు ప్రదానం చేశారు.సీఎం చంద్రబాబు తన స్వగ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం ప్రారంభోత్సవాలు, భూమిపూజలు చేశారు. నారావారిపల్లె సమీపంలోని మూ లపల్లి చెరువును సందర్శించారు. అలాగే, తిరుపతి రుయా ఆస్పత్రిలో నిర్మించిన రోగుల సహాయకుల వసతి భవనానికి, ఎస్వీయూలో రూ.7.50 కోట్లతో నిర్మించిన పురుషుల హాస్టల్‌ను, రూ. 5 కోట్లతో నిర్మించిన మహిళల హాస్టల్‌ను కూడా ప్రారంభించారు. రూ.10 లక్షలతో పాడి ఆవులకు వసతి కేంద్రం నిర్మాణానికి, ఎస్వీయూలో రూ.6 కోట్లతో సెంట్రలైజ్డ్ ల్యాబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.మంత్రి లోకేశ్ దంపతుల కుమారుడు నారా దేవాన్ష్ ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నాడు.

# మెడికల్ కాలేజీల పీపీపీని వ్యతిరేకిస్తూ ఈరోజు జీవో కాపీలను దగ్ధం చేశాం.

కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ బృంద సభ్యులతో డ్యాన్స్ చేసి ఆకట్టుకున్నారు.పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం కేంద్రంలో బుధవారం పండుగ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ పనితీరును విశ్లేషిస్తూ రూపొందించిన పాటపై నృత్యం చేశారు. ' పండుగ వచ్చింది..సంక్రాంతి పండుగ వచ్చింది. దగాకోరు పాలనలో పేదల బతుకుల్లో చీకటిని తెచ్చిందంటూ ' పాటపై డ్యాన్స్ చేసి ప్రజలను ఆకట్టుకున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా కూడ మంత్రిగా ఇదే రీతిలో ఆనందం పంచుకుంటూ సందడి చేశారు.తెలుగు రాష్ట్ర ప్రజలకు మాజీ మంత్రి అంబటి రాంబాబు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం వేకువ జామున ఆయన ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కేంద్రంలో భోగి సంబరాలు అంబరాన్ని అంటాయి. డప్పు చప్పులతో వేడుకలు నిర్వహించిన ఆయన.. తనదైన శైలిలో హుషారుగా స్టెప్పులేశారు. నేను ఎక్కడుంటే.. అక్కడే సంబురాలు చేయాలి. వచ్చే ఎన్నికల్లో గుంటూరు నుంచి పోటీ చేస్తున్నా. కాబట్టి ఇక్కడ నిర్వహిస్తున్నా. సంక్రాంతి సంబురాలు చేస్తాను.. డ్యాన్సులు చేస్తాను కాబట్టి సంబురాల రాంబాబు అంటూ గతంలో కొందరు ఎగతాళి చేశారు. అలా మాట్లాడేవాళ్లు ఆ పని చేయలేరు. ఎందుకంటే నేను పొలిటీషియన్‌ను.. వాళ్లు కాదు కాబట్టి" అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అంబటి నేరుగా చురకలంటించారు.మెడికల్ కాలేజీల పీపీపీని వ్యతిరేకిస్తూ ఈరోజు జీవో కాపీలను దగ్ధం చేశాం. ప్రభుత్వ రంగంలోనే మెడికల్ కాలేజీలు కొనసాగాలి. ఆ జీవోను ఉపసంహరించుకునేంత దాకా మా పోరాటం కొనసాగుతుంది. ఈ పాలన ఇలాగే కొనసాగితే కూటమి ప్రభుత్వం త్వరలోనే కుప్పకూలడం ఖాయం అని అంబటి అన్నారు.వైసీపీ ముఖ్య నేతల్లో ఒకరైన అంబటి రాంబాబు మరోసారి హాట్ టాపిక్ అయ్యారు. ఇప్పటికే తన స్టెప్పులతో అందరినీ అలరించి అబ్బురపరిచే ఆయన.. సంక్రాంతికి మరో కొత్త పాటతో సరికొత్త స్టెప్పులతో ప్రజల ముందుకొచ్చారు. అయితే పాటలో కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నప్పటికీ.. అంబటి రాంబాబు వేసే స్టెప్పులు మాత్రం పార్టీలకు అతీతంగా అందరినీ ఆకట్టుకుంటున్నాయి.ఈ వేడుకకు ప్రధాని మోదీముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. అనంతరం ఆయనే స్వయంగా పొంగల్ వండారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. మారుతున్న అంతర్జాతీయ భౌగోళిక, రాజకీయ అంశాలు, యుద్ధాలు, ఉద్రిక్తత పరిస్థితుల నడుమ ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని భారత్, జర్మనీ ఉమ్మడిగా నినదించాయి. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లను దీటుగా ఎదుర్కొనేలా పరస్పరం వ్యూహాత్మకంగా వ్యవహరించాలని ఇరుదేశాలు ఉమ్మడిగా నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు ప్రధాని మోదీ, జర్మనీ చాన్స్‌లర్ ఫ్రెడరిక్ మెర్జ్‌లు విస్తృతస్థాయిలో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. తర్వాత సోమవారం ఢిల్లీలో ఇరుదేశాధినేతలు సంయుక్త ప్రకటన విడుదలచేశారు. రక్షణ, వాణిజ్యం,భూ అయస్కాంత లోహాలు, సెమీకండక్టర్లు సహా కీలక రంగాల్లో పరస్పర సహకారంపై అగ్రనేతలిద్దరూ చర్చించారు. అంతర్జాతీయ సమస్యలకు ఉమ్మడిగా పరిష్కారాలు సూచించే స్థాయికి ద్వైపాక్షిక బంధాలను ధృడపర్చుకోవాలని నేతలు నిర్ణయించుకున్నారు. రక్షణ పారిశ్రామిక సహకారం, ఉన్నత విద్యారంగంలో మరింత మెరుగైన సహకారం సహా 19 అంశాలపై రెండు దేశాల మధ్య అవగాహన ఒప్పందాలు కుదిరాయి. పూర్తిస్థాయిలో వాణిజ్యానికి బాటలుపడేలా భారత్--యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని వీలైనంత త్వరగా సాకారం చేసుకోవాలని మోదీ, మెర్జ్‌లు అభిలించారు. విదేశాలకు విమానాల్లో ప్రయాణించే భారతీయులు జర్మనీ మీదుగా వెళ్తున్నప్పుడు అవసరమయ్యే ట్రాన్సిట్ వీసాతో పనిలేకుండా వీసారహిత ప్రయాణాలకు అనుమతించాలని ఇరుదేశాలు నిర్ణయించాయి. దీంతో భారతీయుల అంతర్జాతీయ ప్రయాణాలు సులభతరం కానున్నాయి. సంయుక్త ప్రకటన వేళ మోదీ మాట్లాడారు.

# జగన్ వారిని రోడ్డున పడేస్తే.. మేము వారిలో ఆనందం నింపాం

మేం ఆ వ్యవస్థకు స్వస్తి చెప్పి, గిట్టుబాటు ధరను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేస్తున్నాం." అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఇప్పటి వరకు రూ.10 వేల కోట్ల మేరకు రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. అవగాన లేని వ్యక్తి సీఎం అయితే రాష్ట్రం ఏమవుతుందనేది జగన్ చేతకాని పాలన స్పష్టం చేసిందని విమర్శించారు. అనుభవం, దక్షత ఉన్న చంద్రబాబు వంటి వ్యక్తి సీఎం అయితే ప్రతి ఇంట సిరులపంట పండుతుందనేది నిరూపించారని అన్నారు. గుంటూరు జిల్లా తెనాలిలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు 6,76,848 మంది రైతుల నుంచి 41.27 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, దీని విలువ రూ. 9,789 కోట్లు ఉంటుందని చెప్పారు. మంగళవారం సాయంత్రానికి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి చెల్లింపులు కేవలం 4 గంటల్లోనే పూర్తి చేశామన్నారు.ఈ రోజే రూ.10 వేల కోట్ల రికార్డు స్థాయి చెల్లింపుల లక్ష్యాన్ని అధిగమించామని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఈ స్థాయిలో కొనుగోళ్లు జరగలేదన్నారు. కేవలం సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతోనే ఈ ప్రగతి సాధించామని చెప్పారు. జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో గుంటూరు జిల్లాలో 552 మంది రైతుల నుంచి 5,913 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, తాము 11,773 మంది రైతుల నుంచి 76,015 టన్నుల ధాన్యం కొన్నామని వివరించారు. పైగా కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బు కూడా నెలల తరబడి రైతులు ఖాతాల్లోకి వేయలేదన్నారు. ప్రస్తుతం తాము చెప్పినట్టు 24 గంటలు కాకుండా, కేవలం 4 గంటల వ్యవధిలోనే 78 శాతం మంది రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు జమ చేశామన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో 98 శాతం మేర రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తే, కాకినాడ జిల్లాలో 97 శాతం మేరకు ధాన్యం కొన్నామన్నారు.

అసత్య ఆరోపణలు ఆపు!

నాలుగు గోడల మధ్య కూర్చుని అసత్య ఆరోపణలు చేసే ముందు జగన్ సహా ఆయన అనుచర మూరు?లు క్షేత్రస్థాయికి వెళ్లి కూటమి ప్రభుతం చేస్తున్న అభివృద్ధిని, జనం అభిప్రాయాలను తెలుసుకోవాలని మనోహర్ హితవు పలికారు. పరిపాలన చేతకాక, వనరులను వినియోగించుకోవటం తెలియక జగన్ పాలనలో వ్యవస్థలను నాశనం చేశారని విమర్శించారు. అమరావతిపై ఇప్పటికీ విషం చిమ్ముతున్నారని అన్నారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలను మానుకోవాలని చెప్పారు. జగన్ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కు వెళ్లినా ఆయనకు మాత్రం తన రాజకీయం, పదవులే ముఖ్యమన్నట్టు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. స్వార్థ రాజకీయాల కోసం అన్నదమ్ముల్లా ఉండే తెలంగాణా, ఏపీ ప్రజల మధ్య బీఆర్ఎస్ నేతలతో కలిసి చిచ్చుపెడుతున్నారు.... కోర్టులో కేసులు వేసి, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నేనే ఆపించానని బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు అంటుంటే వైసీపీ బ్యాచ్ ఎందుకు ఖండించలేదు... .. ఇలా కుట్ర రాజకీయాలకు పాల్పడితే ఇప్పుడున్న 11 సీట్లు కూడా గల్లంతై... నీ చేతిలో ప్రజలు గుండు సున్నా పెట్టడం ఖాయం' అని జగన్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు.

# తమిళ సంస్కృతిపై కేంద్రం దాడి జరుపుతోంది

చిత్రం సెన్సార్‌కు నోచుకోకుండా వాయిదా పడటంతో తమిళనాట రాజకీయ దుమారం రేగుతోంది. దీనిపై లోక్‌సభలో విపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఒక ట్వీట్‌లో స్పందించారు. తమిళ సంస్కృతిపై కేంద్రం దాడి జరుపుతోందని విమర్శించారు.'జన నాయగన్ల సినిమాను అడ్డుకోవడం ద్వారా తమిళ సంస్కృతిపై కేంద్ర సమాచార, ప్రసార శాఖ దాడి చేస్తోందని రాహుల్ విమర్శించారు. తమిళ ప్రజల వాణిని అణిచివేయాలని మోదీ చేస్తున్న ప్రయత్నాలు సఫలం కావని అన్నారు.పొంగల్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని జనవరి 9న 'జననాయగన్ల విడుదల కావాల్సి ఉంది. అయితే సెన్సార్ చిక్కుల వల్ల సినిమా వాయిదా పడింది. దీనిపై కోర్టులను ఆశ్రయించినప్పటికీ విడుదలలో జాప్యం తలెత్తింది. అయితే సర్టిఫికేషన్ నిబంధనల పేరుతో కేంద్ర సమాచార, ప్రచార శాఖ సినిమా క్లియరెన్స్‌ను అడ్డుకుందనే ప్రచారం జరుగుతోంది. సామాజిక న్యాయం, రాజకీయ జవాబుదారీతనం, మాస్ లీడర్‌షిప్ వంటి ప్రధాన అంశాలతో పాటు తమిళ రాజకీయ చరిత్ర, సాంస్కృతిక నేపథ్యంతో 'జన నాయగన్ల రూపొందినట్టు ప్రచారం జరగడంతో సినిమా విడుదలకు ముందే ప్రేక్షకుల్లో ఉత్సుకత నెలకొంది. అయితే సినిమా సెన్సార్ చిక్కుల్లో పడటంపై విపక్ష నేతలు, తమిళ సినీ పరిశ్రమ వర్గాలు నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కాగా, రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కానీ, సాంస్కృతిక అణిచివేత ఆరోపణలపై కానీ కేంద్రం ఇంతవరకూ స్పందించలేదు. అయితే 'జననాయగన్ల సినిమాపై తీసుకునే ఎలాంటి చర్యలైనా సినిమాటోగ్రఫీ చట్టం, సర్టిఫికేషన్ గైడ్‌లైన్స్ కింద అమలులో ఉన్న చట్టాలు, రెగ్యులేటరీ విధానాలకు లోబడే ఉంటాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.ప్రముఖ నటుడు, టీవీకే అధినేత విజయ్ నటించిన జన నాయకన్ సినిమాకు ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీ మద్దతు తెలపడంతో తమిళనాడు రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది. భవిష్యత్‌లో టీవీకేతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడానికి వ్యూహాత్మకంగా రాహుల్ పావులు కదుపుతున్నారనే ఊహాగానాలు మొదలయ్యాయి,రాహుల్ గాంధీ తాజా ట్వీట్‌తో కాంగ్రెస్ పార్టీ,.. డీఎంకేతో ఉన్న దీర్ఘకాలిక కూటమి కొనసాగుతుందా? లేక విజయ్ పార్టీ టీవీకేతో కలిసి కొత్త వ్యూహం రూపొందిస్తుందా అన్న చర్చలు మొదలయ్యాయి.2017లో విజయ్ నటించిన మెర్సల్ సినిమా మీద కేంద్రం అభ్యంతరాలు తెలిపినప్పుడు కూడా రాహుల్ గాంధీ ఆయనకు మద్దతు ఇచ్చారు. ఒకవైపు విజయ్.. తమిళ రాజకీయాల్లో బలంగా ఎదిగే అవకాశం ఉండటంతో ప్రస్తుతం అధికారంలో ఉన్న డీఎంకేకు ప్రత్యామ్నాయంగా ఎదిగే అవకాశం కనబడుతోంది. ఈ నేపథ్యంలోనే టీవీకేతో పొత్తుకు రాహుల్ గాంధీ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని, దీనిలో భాగంగానే విజయ్‌కు మరోసారి మద్దతు పలికారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మీడియా సంస్థలను వేధించడానికే సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) గారడీలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తమ పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే రేవంత్‌రెడ్డి సర్కారు సిట్ అంటూ కొత్త డ్రామాకు తెరలేపిందని మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఒక టీవీ ఛానెల్ ఒక మంత్రిపై వేసిన వార్తాకథనాన్ని ఉటంకించినందుకే అనేక ఇతర ఛానెళ్లు, డిజిటల్ మీడియా హ్యాండిళ్లపై దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాగా, న్యూయార్క్ నగరంలోని కొలంబియా బిజినెస్ స్కూల్ లో ఈఏడాది ఏప్రిల్ 4న జరగనున్న'21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలని బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్‌ను నిర్వాహకులు ఆహ్వానించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



**గండీడ్. జనవరి 14 (అఖండ భూమి న్యూస్)** : అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన వ్యక్తులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బుధవారం గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కొమిరెడ్డిపల్లి, ఆశిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడిన్సులను అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఆపదలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం భరోసనిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, పగిద్యాల సర్పంచ్ కర్రె కిష్టప్ప, మాజీ సర్పంచులు పుల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి,రాజు నాయక్, లక్ష్మారెడ్డి,నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మలేకాడి వెంకటయ్య, శాఖ వెంకటయ్య,రవీందర్,రాజు, వెంకటేష్,అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు

## లింగాయపల్లిలో విద్యుత్ నిర్లక్ష్యానికి బలైన గేదె



ట్రాన్స్ఫార్మర్ దిమ్మెకు తగిలి రైతు గేదె మృతి

పరిహారం కోరుతూ రైతు ఆవేదన

**గండీడ్. జనవరి 14. (అఖండ భూమి న్యూస్) :** గండీడ్ మండలంలోని లింగాయపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి ఒక రైతు గేదె బలైంది. గ్రామానికి చెందిన కత్తెరి గోపాల్ అనే రైతు గేదె ఈరోజు మేత కోసం పొలాలకు వెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ ట్రాన్స్ఫార్మర్ దిమ్మెను తాకి అక్కడికక్కడే మృతి చెందింది. ఆకస్మికంగా జరిగిన ఈ సంఘటనతో రైతు గోపాల్ తీవ్రంగా విలవిలలాడాడు. తనకు ప్రధాన ఆదాయ వనరైన గేదె మృతితో తాను ఆర్థికంగా పూర్తిగా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనకు కారణమైన విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై చర్యలు తీసుకొని, తగిన పరిహారం అందించాలని వెటర్నరీ, ఎలక్ట్రిసిటీ అధికారులను వేడుకున్నాడు. సంఘటన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గంగుల పద్మమ్మ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. రైతును ఓదార్చిన ఆమె, ఈ విషయాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనతో గ్రామంలో పశువులను మేపే రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ సరైన రక్షణ చర్యలు లేకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా విద్యుత్ శాఖ తక్షణమే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పాముకాటుకు గురైన వ్యక్తి, పాముని వెంటబెట్టుకొని ఆసుపత్రికి!



**వలిగొండ జనవరి 14. ప్రతినిధి కళ్లెం బాలకృష్ణ జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** బుధవారం రోజున యూపీలోని మధురలో షాకింగ్ ఘటన చేసుకుంది. చేయి వేళ్ళకి కాటు వేసిన పామును చంపకుండా జాగ్రత్తగా తన జాకెట్ జేబులో పెట్టుకొని నేరుగా ఆస్పత్రికి చేరుకున్నాడు ఓ వ్యక్తి తనకు వైద్యం చేయాలని వైద్యులను కోరాడు. పాము తన వద్ద ఉందని చెప్పడంతో అక్కడ ఉన్నవారు ఒక్కసారిగా అందరూ ఉలిక్కి పడ్డారు పాము ఎక్కడ ఉందని అడగడంతో వెంటనే తన జాకెట్టు జిప్ తీసి ప్రాణంతో ఉన్న నాగుపామును చూపించాడు. తను వచ్చి అరగంట అయిన చికిత్స చేయడం లేదని అతడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఏ పాము కుట్టిందో తెలిస్తే చికిత్స చేయడానికి ఈజీ అవుతుందని దానిని వెంట తీసుకొచ్చినట్టు అతను చెప్పాడు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగనం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** బీబీపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లుగారి మహేష్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ప్రెస్ మీట్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మా ప్రియతమ నేత రాహుల్ గాంధీ పై , రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్నం చేశారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే యూత్ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ కార్యక్రమంలో విలేజ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు , యువజన నాయకులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో ఎవరైనా గాయపడితే వాటికి తిండిపెట్టిన వారిదే బాధ్యత: సుప్రీంకోర్టు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** అంత ప్రేమ ఉంటే ఇంటికి తీసుకెళ్లి పెంచుకోవాలని సూచన రాష్ట్ర ప్రభుత్వాలే పరిహారం చెల్లించాలని హెచ్చరిక చర్యలు తీసుకోవడంలో విఫలమైనందుకు బాధ్యత వహించాల్సిందే. వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చిన్న పిల్లలు, వృద్ధులపై వీధి కుక్కలు దాడిచేసి గాయపరిస్తే.. వాటికి తిండి పెడుతున్న వారిదే బాధ్యత అని స్పష్టం చేసింది. వీధి కుక్కలపై అంత ప్రేమ ఉంటే వాటిని ఇంటికి తీసుకెళ్లి పెంచుకోవాలని సూచించింది. వీధి కుక్కల విషయంలో తమ ఆదేశాలను పాటించని రాష్ట్ర ప్రభుత్వాలపైనా సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గాయపడ్డ వారికి పరిహారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలని స్పష్టం చేసింది. చర్యలు తీసుకోవడంలో విఫలమైనందుకు తాము నిర్దేశించిన పరిహారాన్ని చెల్లించాల్సి ఉంటుందని జస్టిస్ విక్రమ్ నాథ్ హెచ్చరించారు.

## ఇరాన్‌లో రక్తపాతం... 2,000 మంది మృతి..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** ఇరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు తీవ్ర హింసాత్మకంగా మారాయి. ఇప్పటివరకు దాదాపు 2,000 మంది మరణించినట్లు సమాచారం. ఈ మరణాలకు "ఉగ్రవాదులు" కారణమని ఇరాన్ అధికారులు ఆరోపిస్తుండగా, భద్రతా దళాల కాల్పుల కారణంగా పౌరులు ప్రాణాలు కోల్పోయారని మానవ హక్కుల సంస్థలు పేర్కొంటున్నాయి ఇంటర్నెట్ షట్‌డౌన్ కారణంగా పూర్తి వివరాలు అందుబాటులో లేవు. అమెరికా జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇరాన్ హెచ్చరించింది.

## ఈ నెల 19న బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎన్నిక...




జాతీయ అధ్యక్షుడు ఎన్నికకు నామినేషన్ వేయనున్న నితిన్ నబీన్ సిన్హా..

ఇప్పటికే నితిన్ నబీన్ సిన్హాను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకటించిన బీజేపీ..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 20న బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్న నితిన్ నబిన్ సిన్హా.

## అభివృద్ధి దూకుడులో కేరాఫ్ షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ..!

కామారెడ్డిలో పాలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనులు..







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. బుధవారం కామారెడ్డి పట్టణంలోని 6వ వార్డు పరిధిలో గల షబ్బీర్ అలీ కాలనీలో ఆయన విస్తృతంగా పర్యటించారు.సుమారు 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. కాలనీ రూపురేఖలు మార్చేలా అభివృద్ధి పనులు ఈ పర్యటనలో భాగంగా షబ్బీర్ అలీ కాలనీవాసుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుడుతూ సీసీ రోడ్లు 25 లక్షల రూపాయల నిధులతో కాలనీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. డ్రైనేజీ పనులకు10 లక్షల రూపాయలతో మురుగునీటి కాలువల నిర్మాణ పనులు ప్రారంభించారు. కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు కొత్త విద్యుత్ స్తంభాలు మరియు వీధి దీపాలను మంజూరు చేశారు. తాగునీటి వసతి: ప్రజల దాహార్తిని తీర్చేందుకు తన సొంత నిధులతో రెండు బోర్లను ఏర్పాటు చేయడంతో పాటు, గోదావరి జలాల పైప్‌లైన్ పనులను మంజూరు చేయించారు. ఇందిరమ్మ ఇండ్లు , పట్టాల పంపిణీపై హామీ అక్రమంగా ఆక్రమించుకొని పేదలకు కిరాయిలకు ఇచ్చుకున్న వారి పట్టాలను రద్దు చేస్తాం అన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో 20 ఎకరాల్లో ఈ షబ్బీర్ అలీ కాలనీని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో, ఈ కాలనీపై ప్రత్యేక దృష్టి సారించాం. అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టాలు అందజేయడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లను మంజూరు చేస్తాం" అని ఆయన ప్రకటించారు.షబ్బీర్ అలీ శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.అధికారం ఉన్నా లేకపోయినా నా ప్రాణం ఉన్నంతవరకు కామారెడ్డి ప్రజల సేవలోనే ఉంటాను అన్నారు.గత పాలకులు కాలనీల అభివృద్ధిని విస్మరించారు, కానీ ఇప్పుడు మన ప్రభుత్వం వచ్చింది. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందడమే మా లక్ష్యం అన్నారు. అభివృద్ధి అంటే కేవలం మాటలు కాదు, చేతల్లో చూపిస్తాం. ఈ కాలనీని ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతాను అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో కాలనీ ప్రజలు పాల్గొని షబ్బీర్ అలీకి ఘనస్వాగతం పలికారు. తమ సమస్యలను సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసినందుకు కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ సామాజిక వర్గ కమ్యూనిటీ హాల్ ను గ్రామపంచాయతీ కార్యాలయంగా మార్చొద్దు

సర్పంచుకు వినతి పత్రం అందజేసిన బీసీ సంఘాల నాయకులు...



**ఆలేరు జనవరి 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం గ్రామంలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన కమ్యూనిటీ హాల్ ను గ్రామపంచాయతీ భవనంగా మార్చే ప్రతిపాదనలను వెంటనే విరమించుకోవాలని కోరుతూ బుధవారం నాడు బీసీ సామాజిక సంఘాల నాయకులు గ్రామ సర్పంచ్ గ్యార కవిత సంపత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా బీసీ సామాజిక వర్గాల సమావేశాలకు, విద్యార్థుల చదువులకు ఈ కమ్యూనిటీ హాల్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఇతర ప్రత్యామ్నాయ స్థలాలు ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా బీసీల సామాజిక భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని అనుకోవడం సమంజసం కాదని అన్నారు. ఈ నిర్ణయం వలన వెనుకబడిన వర్గాల ప్రజలు తమ సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి సరైన వేదిక లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ బీసీ సామాజిక వర్గాల మనోభావాలను దెబ్బతీయడానికి మాత్రమేనని ఆరోపించారు. బలవంతంగా బీసీ కమ్యూనిటీ హాల్ ను గ్రామపంచాయతీగా మార్చాలని ప్రయత్నాలు చేస్తే గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉదరి రాములు, మాజీ వార్డు సభ్యులు చింతకింది మల్లేష్, మైల శ్రీశైలం, లక్ష్మయ్య, పుట్ట పవన్, గంగాధరి సుధీర్ కుమార్, బొడ్డు సత్తయ్య, బండి శ్రీనివాస్, బొడ్డు మహేందర్, బోప్పపురం వెంకటేష్, మైల ఆంజనేయులు, పిల్లిట్ల శేషాద్రి, పుట్ట సురేష్, భయ్యా వెంకటేష్, మైల నాగరాజు, ఆలేటి సాగర్, మైల సంపత్, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వాహనాలపై అదనపు బాదుడు-ఏకంగా పది శాతం, ఉత్తర్వులు..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా కొత్తగా కొనుగోలు చేసే వ్యక్తిగత వాహనాలపై రవాణాశాఖ వసూలు చేసే జీవిత పన్ను (లైఫ్ ట్యాక్స్)పై.. ఎంగా 10 శాతం మేర రహదారి భద్రత సెస్సు విధిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాజాగా కేబినెట్ భేటీలో ఆమోద ముద్ర వేసింది. దీంతో.. ఇక నుంచి కొత్త వాహనాలు కొనుగోలు చేసే వారి పైన అదనపు భారం పడనుంది. కొత్త పన్ను వివరాలను ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఏపీ ప్రభుత్వం సొంత(వైట్ బోర్డు) వాహనాల జీవితకాల పన్ను(లైఫ్ ట్యాక్స్)పై 10శాతం సెస్ వసూలు చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం ఏపీ రవాణా శాఖ సిద్ధమైంది. ఈ మేరకు అదనపు సెస్ వసూలుకు సంబంధించి ఏపీ మోటార్ వాహన పన్ను చట్టం-1963ను సవరిస్తూ రవాణా శాఖ ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం ఇటీవల ఆమోదించింది. అనంతరం.. మంత్రి మండలి నిర్ణయాన్ని గవర్నర్కు పంపించడంతో ఈ మేరకు న్యాయశాఖ ఆర్డినెన్స్ జారీ చేసింది. దీంతో లైఫ్ ట్యాక్స్ చెల్లించే వాహనాలు ఇకపై అదనంగా 10 శాతం రహదారి భద్రతా సెస్సును చెల్లించాల్సి ఉంటుందని ఆర్డినెన్స్ లో స్పష్టం చేసారు. వాహనాల కొనుగోలు దారులు ఆయా వాహనాల ధరపై కనిష్ఠంగా 9 శాతం నుంచి గరిష్ఠంగా 18 శాతం జీవితకాల పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

**ఉద్యోగులకు ప్రభుత్వం సంక్రాంతి కానుక, ఉత్తర్వులు..!!**

కాగా, ఇప్పుడు లైఫ్ ట్యాక్స్పై 10 శాతం సెస్సుగా చెల్లించాలి. ఉదాహరణకు రూ.లక్షకు పైగా ఖరీదైన బైకు కొనుగోలు చేసే వారు 12 శాతం లైఫ్ ట్యాక్స్(రూ.12 వేలు)తో పాటు అదనంగా రూ.1200 సెస్ చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా రూ.25 లక్షల ఖరీదైన కారు కొనుగోలు చేసే వారు 18శాతం లైఫ్ ట్యాక్స్(రూ.4.50 లక్షలు)తో పాటు మరో రూ.45 వేలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ విషయమై ఇటీవల రవాణా శాఖ వివరణ ఇస్తూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా 28 శాతం జీఎస్టీని 18శాతానికి తగ్గించిందని.. రోడ్డు భద్రత కోసం విధిస్తున్న సెస్ చాలా చిన్న మొత్తమేనని తెలిపింది. కాగా, రాష్ట్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతుండటంతో వసూలు చేసే 10 శాతం సెస్సును రహదారి భద్రతను పటిష్ఠపరిచేందుకు వినియోగించాలని నిర్ణయించింది. ఈ నిధులతో రహదారుల మరమ్మతులు, బ్లాక్ స్పాట్స్ తొలగింపు, సిగ్నలింగ్ వ్యవస్థ బలోపేతం చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక...!

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నూతన అధ్యక్షులు నెల్లూరు శ్రీనివాస్ చారి

ఈ ఆలయ ఎన్నికకు కె.ఆర్.జి.ఆర్.ఆర్మీ ఫౌండేషన్ అధ్యక్షులు లింగోజు కిరణ్ కుమార్ సహకరించారు...

ఆలయ నిర్మాణ పనుల్లో జాప్యంపై ఆగ్రహం

పనుల పూర్తికి 'యువ కమిటీ'కి బాధ్యతలు



**ప్రతినిధి కురుపాటి గణేష్ (అఖండ భూమి) చండూరు జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మం(కాకడవి సహిత) దేవస్థానంలో విశ్వబ్రాహ్మణ కుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆలయ నిర్మాణ పనులు, విగ్రహ ప్రతిష్ఠాపనపై ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు..గతంలో 27.07.2025న నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో గుడి నిర్మాణానికి సంబంధించి '9' ప్రధాన అంశాలను పూర్తి చేసి, 01.03.2026 నాటికి విగ్రహ ప్రతిష్ఠాపన చేయాలని నిర్ణయించారు.అయితే, గడువు సమీపిస్తున్నా ఆ '9' అంశాల్లో ఏ ఒక్క పని కూడా పూర్తి కాకపోవడంపై కుల సంఘం సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు..గత కమిటీ నిర్లక్ష్యం వల్లే పనులు జరగలేదని సభ్యులు ఆరోపించారు..ఈ నేపథ్యంలో, ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు పాత కమిటీ స్థానంలో ఏకగ్రీవంగా నూతన 'యువ కమిటీ'ని ఎన్నుకున్నారు..పాత కమిటీ వారు ఫిబ్రవరి 20, 2026 లోపు గుడి నిర్మాణ ఆదాయ, ఖర్చుల వివరాలను కుల సంఘం ముందు ఉంచాలని ఆదేశించారు..నూతన కమిటీ పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి, ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని తీర్మానించారు.నూతన కార్యవర్గం ఇదే: ఈ సమావేశంలో నూతన యువ కమిటీని ఈ క్రింది విధంగా ఎన్నుకున్నారు.

**అధ్యక్షులు :** ఇటుకం అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు : దానోజు ఉపేందర్,కటుకం సంతోష్,ప్రధాన కార్యదర్శి : సంకోజు శరత్,కోశాధికారి : పర్వతం నాగరాజు,గౌరవ అధ్యక్షులు : నెల్లుట్ల గోపీకృష్ణ,క్యాషియర్ : పర్వతం వినయ్,సలహాదారు : గుంటోజు సంకోజు,ముఖ్య సలహాదారులు : ముంజంపల్లి హరి,ముంజంపల్లి రమేష్, ముంజంపల్లి వెంకటేష్, కమిటీ సభ్యులు : సంకోజు మణికంఠ, సంకోజు అభినయ్ (అభిషేక్), సంకోజు అజయ్, పర్వతం విజయ్, పర్వతం చారి, కస్తాల చరణ్,నెల్లుట్ల అభినయ్, పోలోజు రాము, పసనోజు సిద్ధ, ముంజంపల్లి సాయినాథ్, ముంజంపల్లి చరణ్, సంకోజు శివశంకర్, సంకోజు సాయి, సిద్ధి సుజిత్, సిద్ధి నాగరాజు, రాయగిరి కార్తీక్, సిద్ధి సుధీర్, కిల్లెజు రాజు, కిల్లెజు ప్రసాద్, ముంజంపల్లి నాగరాజు, ముంజంపల్లి మహేష్, నెల్లూరి శ్రీకాంత్, పోలోజు శ్రీకాంత్, నెల్లూరి రవి తదితరులు ఎన్నికయ్యారు..

## బైస్పల్లి చెన్నయ్యకు చార్జింగ్ ట్రైసైకిల్ అందజేత. బీసీ విద్యార్థి సంఘం మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు దోమ వెంకటేష్



**గండీడ్. జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** బైస్పల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు గోరెంక చెన్నయ్యకు చార్జింగ్‌తో నడిచే ట్రైసైకిల్‌ను లింగాయపల్లి గ్రామంలో మానవీయతతో కూడిన కార్యక్రమంగా స్వంత డబ్బులతో పంపిణీ చేశారు. శారీరక వైకల్యం కారణంగా దైనందిన జీవనంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న చెన్నయ్యకు ఈ ట్రైసైకిల్ జీవనాధారంగా మారనుందని స్థానికులు పేర్కొన్నారు. ప్రభుత్వ సహాయానికి మాత్రమే పరిమితం కాకుండా, సమాజంలో అవసరమున్న వారికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమని గ్రామ పెద్దలు అన్నారు. ముఖ్యంగా చార్జింగ్ విధానంలో పనిచేసే ఈ ట్రైసైకిల్ ద్వారా చెన్నయ్య స్వతంత్రంగా తన పనులు నిర్వహించుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ, తనకు ఈ సహాయం అందించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తన జీవితంలో ఇది ఒక మరిచిపోలేని సహాయమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మంది ముందుకు వచ్చి చేయాలని, పేదలు--వికలాంగుల సంక్షేమానికి సమాజం భరోసాగా నిలవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు దోమ వెంకటయ్య.రాములు.అంజి ప్రవీణ్ కుమార్ బాబు గోపాల్ వెంకటయ్య.దోమ. వెంకటయ్య. భీమయ్య నారాయణ.మొగులయ్య రాములు తదితరులు పాల్గొన్నారు

## మొగుళ్లపల్లిలో ఘనంగా ముగ్గుల పోటీలు - పాల్గొన్న చేకూరి సుబ్బారావు





**యర్రగొండపాలెం జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండల మొగుళ్లపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అఖండ భూమి

గురువారం 15- 01 - 2026

# మన స్నేహం కలకాలం ఇలాగే ఉండిపోవాలి

స్నేహానికి ప్రతీకగా పూర్వ విద్యార్థుల కలయిక

1998 వ సంవత్సరం పూర్వ విద్యార్థులు

ఐన్యూస్ క్యాలెండర్ ఘన ఆవిష్కరణ





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐదుగు కృష్ణ జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం మంతెన గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుధవారం పూర్వ విద్యార్థుల కలయిక ఆత్మీయతఆనందం స్నేహస్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు దశాబ్దాల కాలం గడిచినా చిన్ననాటి స్నేహబంధం అలాగే కొనసాగుతుందని ఈ సమావేశం మరోసారి నిరూపించారు ఈ ఆత్మీయ1998 వ సంవత్సరం చదువుకున్న పూర్వ విద్యార్థులు 27 సంవత్సరాల తర్వాత మరల తిరిగి కలుసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పరిచయం చేసుకుంటూ తమ బాల్యంలో పాఠశాలలో గడిపిన మధుర తీపి జ్ఞాపకాలను ఆనంద భాష్పాలతో గుర్తు చేసుకున్నారు చదువు ఆటలు ఉపాధ్యాయుల మార్గనిర్దేశం స్నేహితుల అల్లరి వంటి జ్ఞాపకాలు మాటల్లో మళ్లీ చిగురించాయిఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా కలిసి ఐ న్యూస్ క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు ఐ న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా చిన్ననాటి స్నేహితుడైన బాపట్ల జిల్లా ఐ న్యూస్ రిపోర్టర్ అడ్వకేట్ (లాయర్) పరిశా వెంకట్ ను పూర్వ విద్యార్థులు అందరూ కలిసి సన్మానించారు ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు మీడియా రంగంతో పాటు ఒక ఉన్నత న్యాయస్థానంలో ప్రముఖ అడ్వకేట్ లాయర్ గాకొనసాగుతూ ఎంతోమందికి ఆదర్శప్రాయంగా మంచి గుర్తింపు పొందడం గర్వకారణమని ఈ ఆనందాన్ని అందరూ కలిసి పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారుప్రస్తుతం వివిధ వృత్తుల్లో స్థిరపడినప్పటికీ ఒకే మాతృ విద్యాలయం ఇచ్చిన విలువలు తమ జీవితాలకు బలమైన పునాదిగా నిలిచాయని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు ఈ కలయిక స్నేహానికి ఐక్యతకు సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తూ పూర్వ విద్యార్థుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు ఈ పూర్వ విద్యార్థుల కలయికలో పులిగడ్డ రమేష్ షహీదుల్లా ఖాన్ సలీం వెంకటేశ్వరరావు నబి నాగయ్య వింజరు వెంకటేశ్వరరావు శంకరా రెడ్డి హిమాం పర్రె కోటయ్య జ్యోతి భూలక్ష్మి జై శ్రీ అనురాధ అరుణ శ్యామలదేవి షేక్ నయామ్ దున్నిసా షేక్ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు

# నాలుగు సంవత్సరాల చిన్నారిపై అత్యాచారం అమానుషం

నాగరిక సమాజంలో ఇంతటి దారుణాలు ఇంకా ఎంతకాలం....

పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు సీత.....



**ఆలేరు జనవరి 14. (అఖండభూమి న్యూస్)** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని పెంచికల్పహాడ్ గ్రామంలో నాలుగు సంవత్సరాల చిన్నారిపై అదే గ్రామానికి చెందిన సిలువేరు ఎల్లయ్య (మాజీ సర్పంచ్ భర్త) అనే వ్యక్తి అత్యాచారం చేయడానికి ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు రాచకొండ సీత తీవ్రంగా ఖండించారు. మనిషి రూపంలో ఉన్న మానవ మృగం ఎల్లయ్యను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని సంబంధిత పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు. ఇంతటి దారుణమైన ఘటనను అన్ని మహిళా సంఘాలు, ప్రగతిశీల శక్తులు, ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు. నాగరిక సమాజంలో ఉంటూ కూడా ఇంకా ఇలాంటి అఘాయిత్యాలు ఎంతకాలం అని ఆమె ప్రశ్నించారు. మనిషి అనే వాడు ఛి అనిపించుకునేలా తన ప్రవర్తన ఉండకూడదని అన్నారు. మంచి, మమకారం, మానవత్వం లేకుండా ప్రవర్తించే ఇలాంటి వాళ్లను శిక్షించడంతోపాటు చెడు అలవాట్లు, సాంస్కృతులు, వ్యసనాలు, దురాచారాలు, దుర్మార్గాలతో నిండి ఉన్న ప్రస్తుత సమాజాన్ని సంస్కరించాలని డిమాండ్ చేశారు. అందుకు బాధ్యత గల ప్రగతిశీల యువకులు ముందుకు రావాలని కోరారు. వయసుకు సంబంధం లేకుండా మహిళలు, పిల్లలు, నది వయసు గల మహిళలపై, వృద్ధులపై రోజు ఇలాంటి ఆకృత్యాలు అనేకం జరుగుతున్నాయని తెలిపారు. ఎన్ని చట్టాలు ఉన్నా నిందితులను ఏమీ చేయలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టం దాని పని అదే చేసుకుపోతుందంటే ఇదేనా అర్థం అని ప్రశ్నించారు. మనుషుల మధ్య సంబంధాలు, అనుబంధాలు దిగజారి పోవడానికి కారణమైన మానవ సంబంధాలు పూర్తిగా ఆర్థిక సంబంధాలుగా పరిణతి చెందడం వల్లనే ఇలాంటివి జరుగుతున్నాయని అన్నారు. విషతుల్యమైన సంస్కృతి, సాంప్రదాయాలు, దురాచారాలు, అశ్లీల సాహిత్యం, సామాజిక మాధ్యమాలలో అసాంఘిక దృశ్యాలు ప్రచారం కావడంతో సమాజంలో ఇలాంటి దుర్మార్గాలు నిత్యం జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు బాధ్యత వహించి ఇలాంటి సంఘటనలు పునరాలతో కాకుండా చూసుకోవాలని సూచించారు...

## క్యాలెండర్లను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**ఆలేరు జనవరి 14. (అఖండభూమి న్యూస్):** మకర సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో గల భారత్ నగర్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాము అనిత మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఐలన్న క్యాలెండర్ను ఇంటింటికి పంపిణీ చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని వినియోగం చేసుకుంటున్నామని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎగ్గిడి శ్రీశైలం, ఎండి సలీం, పాము శివ, బాల్దే రాములు, చెడుదుప్ సురేందర్, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## ముళ్ళపూడి ఈశ్వరి బీకాం కంప్యూటర్స్ పూర్తిచేసి డాన్స్ కోర్సులో ఎంఏ చేసేందుకు 1,16,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్... చెక్కును అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** ముళ్లపూడి ఈశ్వరి చదువు బీకాం కంప్యూటర్స్ కూచిపూడి నృత్యంలో సర్టిఫికెట్ కోర్స్ డిప్లమో కోర్స్ చేసి ఇప్పుడు పై డాన్స్ కోర్సులు కొరకు ఎంఏ చేస్తుంది. ఉన్నత చదువులకు ఈశ్వరి కి ఆర్థికంగా సహాయ పడాలని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఒక లక్ష 16 వేల రూపాయలు చెక్కును బుధవారం జగ్గంపేట మండలం ఇర్రిపాక శివ కేశవుల ఆలయం వద్ద ఈశ్వరి తల్లి డాన్స్ టీచర్ విజయలక్ష్మి కి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చెక్కును అందించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూమన ప్రాచీన కళలను ప్రోత్సహిస్తూ మమ్మల్ని మన కూచిపూడి మన సంప్రదాయాన్ని గౌరవిస్తూ ఎంతగానో కృషి చేస్తున్న మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాకు విషయాల్లో ఆర్థిక సహాయం అందిస్తూ ముందుకు తీసుకువెళ్తున్నారని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణికి, యువ నాయకులు జ్యోతుల నవీన్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, జగ్గంపేట టౌన్ టిడిపి అధ్యక్షులు పాంద్రంకి రాంబాబు, జగ్గంపేట టౌన్ టిడిపి సెక్రటరీ కోడూరి రమేష్, గద్దే మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో 16న ఎడ్లబండి పోటీలు







**నాతవరం జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం దారగంగవరంలో ఈ నెల 16న జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎడ్లబండి పోటీలు నిర్వహించనున్నట్లు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర తెలిపారు. బుధవారం ఈ పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ, జనసేన నాయకుడు ప్రగడ కృష్ణబాబు నేతృత్వంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 16వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ.12 వేలు, రెండవ బహుమతి రూ.10 వేలు, మూడవ బహుమతి రూ.8 వేలు, నాల్గో బహుమతి రూ.6 వేలు, ఐదవ బహుమతి రూ.4 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్న ఆయన, ఆ సంప్రదాయాలను కాపాడే ఉద్దేశంతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎడ్లబండి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జనసేన ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాద హరినాథ్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నర్సీపట్నం వైస్ ఎంపీపీ ఇన్నం రమణ, జనసేన నాయకులు భాస్కరరావు, గుడివాడ కృష్ణ, శివలంక సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు సూర్యశేఖర్, కూటమి నాయకులు కాసారపు నూకరాజు, అప్పన విజయ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన విశ్వహిందూ పరిషత్



**దేవనకొండ, జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండల పోలీస్ స్టేషన్ సి ఐ వేణుగోపాల్ గారికి విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో జిల్లా ప్రకండ కార్యదర్శి ఆకుల భీమేష్,సహాయ కార్యదర్శి మల్లికార్జునరెడ్డి ,నేలతలమారి పీఠాధిపతి రంగాచారి, నెట్టకంటి రాముడు,స సనాతన హిందూ ధర్మ కార్యకర్తలు కృష్ణమూర్తి, పరమేశ్వరయ్య, బొజ్జ నాయుదు లింగన్న, తదితరులు పాల్గొన్నారునూతన పాల్గొన్నారు.

## ప్రాతకోట గ్రామంలో ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలను ప్రారంభించిన

ముఖ్య అతిథులుగా.... నందికొట్కూరు రూరల్ సిఐ.టీ. సుబ్రహ్మణ్యం మరియు ముచ్చుమర్రి, ఎస్సై. నరేంద్ర



**నందికొట్కూరు జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు ప్రారంభించిన రూరల్ సీఐ. టీ. సుబ్రహ్మణ్యం, ముచ్చుమర్రి ఎస్సై.నరేంద్ర ఈ సందర్భంగా సిఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ పోటీలు పండగ సందర్భంగా గ్రామస్తులందరూ సంతోషంగా, ఆనందంగా ఉండాలని ముఖ్యం ఉద్దేశంతో ఈ పోటీలను ప్రారంభించడం జరిగింది.అని అంతేకానీ ఈ పోటీలను ఎవరు వ్యక్తిగతంగా దూషణలకు తీసుకొనరాదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాతకోటగ్రామ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలి.

విబిజి రాంజీ పథకాన్ని తక్షణమే రద్దు చేయాలి..

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిద్దాం..

దేవనకొండలో సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భోగిమంటల్లో జీవో ప్రతుల దగ్ధం..



**దేవనకొండ జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని, నూతనంగా తీసుకుని వచ్చిన వి బి జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని,రాష్ట్రంలో మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణను ఆపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు లు డిమాండ్ చేశారు. బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) ఆధ్వర్యంలో దేవనకొండ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు భోగిమంటల్లో జీవో ప్రతులను దగ్ధం చేయు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. .దేశవ్యాప్తంగా ఉపాధి కూలీలకు నష్టం కలిగించే విధానాలను కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కాదన్నారు. ఈ దేశంలో సంపన్న వర్గాలకే దేశ సంపదను దోచిపెట్టడంలో భాగంగానే గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సమూల మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. వి బి జి రాంజీ నూతన పథకాన్ని తక్షణమే రద్దుచేసి, ఉపాధి కూలీలకు కనీస వేతనం 600 రూపాయలు, 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతికటించకుండా కేంద్రం చెప్పినట్టు రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విధానాని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కృష్ణ, మండల నాయకులు వీరాంజి, భాస్కర్, రవి, రామాంజనేయులు, రఫీ, అనుమప్ప, మద్దిలేటి, మహాదేవ, మహేష్, హనుమంతు, రాము, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా సలహాదారు గా "ముత్తుకూరీ చిరంజీవి నియామకం



**యర్రగొండపాలెం జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తరుపున ముత్తుకూరీ చిరంజీవి ని నియమించినట్లు బుధవారం ఆయన తన ప్రకాశం జిల్లా పర్యటలో భాగంగా అధ్యక్షులు దేవలూటి శంకర్ ఒక ప్రకటన లో తెలిపారు. .జర్నలిజం లో తనకశీటు ప్రత్యేకతను చాటుకున్నారు అని , సమాజం పట్ల మంచి అవగాహన ఉన్నవారు అని , పలు మార్లు చాటిచెప్పారు అని శంకర్ కొనియాడారు. .రజక పేద విద్యార్థిని విద్యార్థులకి తన వంతు సహాయంగా నిలుస్తానని చిరంజీవి తెలిపారు. .చిరంజీవి తనకి ఈ ముఖ్యమైన మీడియా సలహాదారు గా నియమించడం పై సంతోషం వ్యక్తం చేస్తూ " రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దేవలూటి శంకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంబేద్కర్ వాది, స్వర్గీయ మాధవరం. బాలసుందరం ప్రధమ వర్ధంతి సందర్భంగా సమాధి వద్ద ఘన నివాళులర్పించారు

ముఖ్యఅతిథిగా....తోగురు. అర్థర్.. మాజీ ఎమ్మెల్యే. నందికొట్కూరు.



**నందికొట్కూరు జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ దళిత బహుజన వాది, అంబేద్కర్ వాది, అణగారిన ప్రజల తరుపున నిజమైన పోరాటాలు చేసిన దళిత నాయకుడు మరియు వారి హక్కుల కోసమే జీవితంలో పోరాటాలు చేసిన " స్వర్గీయలి మాధవరం. బాల సుందరం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద ఘన నివాళులు అర్పించిన నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే తోగుర్. అర్థర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీన,వర్గాల కోసం ఆయన ఎంతో కృషి చేశారని, ఆయన సమాజానికి చేసిన సేవ ఎన్నటికీ మరువలేనివి, సమాజ హితం కోసం కోరే వ్యక్తులలో ఆయన ఒక్కరు,అయన భౌతికంగా మన వద్ద లేనప్పటికీ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకుడు, అంబేద్కర్ వాది వాడాల. త్యాగరాజు,అంబేద్కర్ యూత్ ఫెడరేషన్ గోన.నాగరాజు ఈ ఈ, దళిత నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సంక్రాంతి తిరునాళ్ల వేళ తరిగోపులలో వృషభాల పోటీలు ప్రారంభించిన

నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య..



**నందికొట్కూరు జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** శ్రీ అనంత నాగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి సంక్రాంతి తిరునాళ్ల సందర్భంగా నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలం తరిగోపుల గ్రామంలో న్యూ క్యాటగిరి సైజు గల వృషభాల పోటీలను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త. జయసూర్య మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రైతుల జీవన విధానానికి పశుసంపద అనివార్యమని, వృషభాల పోటీలు రైతు సంస్కృతిని తరతరాలకు అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గిరిశ్వర్ రెడ్డి, గ్రామ నాయకులు నారాయణ రెడ్డి, సర్పంచ్ అంజనమ్మ, కురువ శ్రీరాములు, దొరబాబు రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పీక్కిలి శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జ్ రమణా రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శేఖర్ గౌడ్, రవి కుమార్ యాదవ్, నీటి సంఘ అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, హరికృష్ణ రెడ్డి, శివరామి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సుధాకర్, కృష్ణారెడ్డి, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## బోయలపల్లిలో ఘనంగా భోగి ముగ్గుల పోటీలు సైన్స్ ప్రాజెక్టులు

MEO ఆంజనేయులు





**యర్రగొండపాలెం జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండల బోయలపల్లి గ్రామంలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు విద్యార్థులకు సైన్స్ ప్రాజెక్టుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా యర్రగొండపాలెం మండల విద్యాధికారి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పండగ సంక్రాంతినీ ఘనంగా నిర్వహించే బోయలపల్లి యూత్ కి అభినందనలు తెలిపారు. మహిళలకు ఇష్టమైన సంక్రాంతి శోభను తెలియజేసే ముగ్గుల పోటీలు.విద్యార్థుల శాస్త్రీయ దృక్పథం పెంపొందించే సైన్స్ ప్రాజెక్టులు చేయించడం చాలా గ్రేట్ గా ఉందని కొనియాడారు.గెలుపొందిన మహిళలకు, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోటయ్య , గ్రామ పెద్దలు నాగరాజు యూత్ సభ్యులు శ్రీనివాస్, శంకర్,రామయ్య నాగేంద్ర మహిళలు పాల్గొన్నారు.

## భర్త అప్పుల బాధతో భార్య చైన్ స్నాచర్ గా మారింది : బీటెక్ పట్టా బద్రురాలి దారుణ పరిస్థితి!



**వలిగొండ జనవరి 14. ప్రతినిధి కళ్లెం బాలకృష్ణ ( అఖండ భూమి న్యూస్ ):** హైదరాబాదులో భర్త చేసిన 5 లక్షల అప్పులు తీర్చేందుకు ఒక మహిళ దొంగతనానికి పాల్పడింది. బీటెక్ చదివి సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసిన అనితారెడ్డి, తన భర్త రాజేష్ చేసిన అప్పుల బాధతో ఈ దారుణమైన నిర్ణయం తీసుకొని. మియాపూర్ లోని ఒక ప్రాంతంలో బాధితురాలి మెడలోని మంగళ సూత్రాన్ని నల్లపూసల గొలుసును దొంగిలించే ప్రయత్నం చేసింది. బాధితురాలు కేకలు వేయడంతో అర తులం నల్లపూసల గొలుసుతో నిందితురాలు పారిపోయింది. సిసి టీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు అనితారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు...

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేసిన వస్పరి ఫౌండేషన్



**ఆలేరు జనవరి 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని పదవ వార్డు కూర్చుందిన నాదల మనమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న వస్పరి ఫౌండేషన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు బుధవారం నాడు మనం నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పదో వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆలేటి బాలకిషన్, ఆత్మ మాజీ చైర్మన్ జల్లి నరసింహులు, నాయకులు గోరేమియా, జింకల భరత్ యాదవ్, రఘు, నంద ఐలయ్య, పార్టీ నాయకుడు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు..

## అంగరంగ వైభవంగా గోదాదేవి రంగనాయకుల కళ్యాణం





**ఆలేరు జనవరి 14. (అఖండభూమి న్యూస్):** ధనుర్మాసం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న విష్ణు ఆలయాలలో గోదాదేవి రంగనాయకుల కళ్యాణ వైభవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు కళ్యాణ కార్యక్రమంలో నిర్వహించారు. మండలంలోని కొలనుపాక గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో గోదాదేవి రంగనాయకుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కళ్యాణ వేడుకలలో పలు దంపతులు పాల్గొని స్వామివారి కళ్యాణ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అఖండ భూమి



## చెన్నకేశవ స్వామి దేవస్థానంలో భోగి పళ్ళు మహోత్సవం



**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ సిహెచ్ రాంబాబు :చెరుకుపల్లి, జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చెరువుపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ ముందు రోజు అయిన భోగి మహోత్సవానికి ఎంతో విశిష్టత ఉంది. ఇందులో భాగంగా మండల కేంద్రమైన చెరుకుపల్లి చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆవరణలో గ్రామంలోని చిన్నారులకు ముత్తైదువులతో భోగి పళ్ళు పోయించి హారతి ఇచ్చి ఆశీర్వదించడం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కందుల వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఆలయ పురోహితులు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు, నోట్ పుస్తకాలు ,పెన్సిల్స్, పెన్నులు అందజేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిన్నారులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## చేనేత కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షులు దివి రాంబాబు



**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు. జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** పేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలను అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటానని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు స్థానిక టిడిపి సీనియర్ నాయకులు దివి రాంబాబు అన్నారు. దివి రాంబాబు మిత్రమండలి ఆధ్వర్యంలో బుధవారం చెరుకుపల్లి లోని చేనేత సహకార సంఘ భవనం ఆవరణలో 125 పేద చేనేత కుటుంబాల వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిసి చైర్మన్ మాట్లాడుతూ ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు తోటి వారికి కూడా స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ ఆర్గనైజరీ సెక్రటరీ మల్లాది రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు సొంటి సుబ్బారావు, మండల పార్టీ కార్యదర్శి డివి శ్రీనివాసరావు, నాగు, విశ్వం శెట్టి శ్రీనివాసరావు, విన్నకోటి రామారావు, కందుల వెంకటేశ్వరరావు, సంఘస్తులు పలువురు పాల్గొన్నారు.

## శ్రీ సువర్చల సమ్మేత ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో కళ్యాణ మహోత్సవాలు



**రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు. జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చెరువు పల్లి గ్రామంలో ధనుర్మాసంలో స్వామివార్ల కళ్యాణ మహోత్సవాలు ఎన్నో ఫలాలను ,పూర్వజన్మ సుకృతాలను అందిస్తాయని కృష్ణ - గుంటూరు జిల్లాల దాస సాహిత్య ప్రాజెక్ట్ అధ్యక్షులు గడ్డిపాటి వాసు అన్నారు. మండల కేంద్రమైన చెరుకుపల్లి లోని శ్రీ సువర్చల సమేత ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానం ఆవరణలో బుధవారం నిర్వహించిన పలు విశేష భక్తి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు రామసుబ్బారావు శర్మ చే ఈనెల 12వ తేదీ నుండి స్వామివార్లకు పంచామృత సహిత నవ రసాభిషేకం, సింధూర పూజ ,నాగవల్లి దళార్చన ,పుష్పార్చన, బుధవారం కళ్యాణ మహోత్సవాలను భక్తులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం వేల సంఖ్యలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ మొఖ మాటం శ్రీనివాసరావు, బిట్ర రామ్మోహన్రావు ,పడితపు మధు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా కన్నెపిల్లల గోబ్బిళ్లు -- మొదలైన సంక్రాంతి వేడుకలు



**రాజమహేంద్రవరం; జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో సంప్రదాయ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇంటి ముంగిట్ల వద్ద కన్నెపిల్లలు గోబ్బిళ్ళు పెట్టి, రంగురంగుల ముగ్గులతో అలంకరించడంతో పరిసరాలు కళకళలాడుతున్నాయి. ఈ గోబ్బిళ్లు సంక్రాంతి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మారుస్తున్నాయి. ప్రభాత వేళల నుంచే చిన్నారులు, యువతులు భక్తి శ్రద్ధలతో గోబ్బిళ్లు పెట్టి పూజలు నిర్వహించారు. పూలతో, పసుపు--కుంకుమతో అలంకరించిన గోబ్బిళ్లు కుటుంబ సభ్యులందరినీ ఒకే చోట కలిపే సంప్రదాయానికి నిదర్శనంగా నిలిచాయి. పల్లెల్లో ఈ దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా మారింది. నూతన పంటలకు కృతజ్ఞతగా జరుపుకునే ఈ పండుగలో గోబ్బిళ్లు మహిళల ఆచారాలు, మన సంస్కృతిని తరతరాలకు అందించే వారధిగా భావిస్తున్నారు. సంక్రాంతి వేడుకలు సంప్రదాయ విలువలను గుర్తుచేస్తూ, ఆనందం, ఐక్యతను పంచుతున్నాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి,ఉజ్జల లక్ష్మి సాయి, మైథిలి,పూజిత శ్యామల, లాస్య తదితరులు పాల్గొన్నారు.

## భోగి వేడుకల్లో ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సామాజిక కార్యకర్త

గుజ్జుల.గౌరీశ్వర నాయుడు కుటుంబం..



**నందికొట్కూరు జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** భోగి పండుగ సందర్భంగా సామాజిక కార్యకర్త, సమాజ సేవకులు గుజ్జుల. గౌరీశ్వర నాయుడు మరియు ఆయన కుటుంబ సభ్యులు ప్రజలందరికీ హృదయపూర్వక భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి నివాసంలో సంప్రదాయ భోగి మంటలు వేసి, రంగురంగుల భోగి ముగ్గులతో పండుగ వైభవాన్ని చాటారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ (ఎమ్ ఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిక్కిలి వెంకటేశ్వర్లు, జూపాడు బంగ్లా మండల కార్యదర్శి నర్సింహులు, కార్యవర్గ సభ్యులు ఏసన్న, శ్రీను, నందికొట్కూరు నియోజకవర్గ కార్యదర్శి మండ్ల రామకృష్ణ, నందికొట్కూరు పట్టణ కార్యదర్శి స్వామన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా భోగి పండుగ విశిష్టతను వివరిస్తూ, భోగి రోజున చిన్నారుల తలపై భోగి పండ్లు పోయడం ద్వారా చెడు దృష్టి తొలగి, జ్ఞానం, ఆయుష్షు వృద్ధి చెందుతాయని పెద్దలు విశ్వసిస్తారని తెలిపారు. దక్షిణాయనంలో ఎదురైన కష్టాలు, బాధలను భోగి మంటల్లో ఆహుతి చేసి, రాబోయే ఉత్తరాయణంలో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ భోగి పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని, కొత్త ఆశలను నింపాలని కోరుకుంటూ ప్రజలందరికీ మరోసారి భోగి శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర గారి ఆధ్వర్యంలో

బిజెపి జిల్లా కార్యాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన భోగి పండుగ



**రాజమహేంద్రవరం; జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శ్రీ సోము వీర్రాజు గారు కుటుంబ సమేతంగా విచ్చేశారు. ముందుగా వీర్రాజు గారు భోగిమంట వెలిగించి పండగను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ బొమ్ముల దత్తు, రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ ,రేలంగి శ్రీదేవి, పొన్నాల లక్ష్మీ సంతోషి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు తగరం సురేష్, యానాపు యేసు, బేతి రెడ్డి ఆదిత్య , కాలేపు సాయి,వీర వీరాంజనేయులు, బండి సత్య ప్రసాద్ ,సూర్య కిరణ్ ,కృష్ణమోహన్, రామారావు , ఎన్ సత్యనారాయణ, కాకరాల పవన్ కుమార్ ,బోడపాటి ముత్యాలరావు, కుమారి తంగెళ్ల శ్రీనివాస్, కొల్లా శీను, ఈశ్వర్, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

వ్యవసాయ కార్మిక సంఘం.....



**నందికొట్కూరు జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని 2025లో తెచ్చిన నూతన చట్టాన్ని రద్దు చేయాలని సంక్రాంతి పండగ రోజు భోగి మంటల్లో దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాం జీవో కాపీని దగ్ధం చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం కర్ణ తెలిపారు. మండలంలోని పారుమంచాల గ్రామంలో బుధవారం రోజు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎం రంగస్వామి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ముద్దు జి రామ్ జి చట్టం వద్దు అనీ కేంద్రం బిజెపి 2025లో తీసుకొచ్చిన నూతన చట్టాం జీవో కాఫీలను కోట వీధిలో ఉపాధి శ్రామికుల తో కలిసి దగ్ధం చేయడం జరిగినది అనీ వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005లో వామపక్షాల బలంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకురావడం జరిగినదని ఇవి పేదలకు వరం లాంటిదని అన్నారు మనిషికి గుండె ఎంత అవసరమో పేదలకు శ్రామికులకు కష్టజీవులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అంతా అవసరమని వాటిని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ప్రజలకు ఇచ్చిన హామీ ఏ ఒక్కటి అమలు చేయకపోగ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాని సక్రమంగా అమలు చెయ్యకపోగా నిధులు తగ్గిస్తూ ఆంక్షలు విధిస్తూ ఏకంగా 2025లో మహాత్మా గాంధీని చంపిన వ్యక్తి జి రామ్ జి పేరుతో చట్టంలో ఉన్న అంశాలన్నీ సవరిస్తూ కేంద్రం 60 శాతం నిధులు ఇస్తామని మిగతా 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరాయించాలని రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుంటే రాష్ట్రప్రభుత్వం నోరు మెదపకపోవడంఏమిటనివారు రాష్ట్ర ప్రభుత్వాన్నిప్రశ్నించారు. రైతులకు గిట్టుబాటు ధర లేదుచదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు లేవు ఉన్న ప్రభుత్వ రంగాలన్నీ ప్రైవేటీకరణ చేస్తున్నారు పనిచేసుకోవడానికి గ్యారెంటీ లేదు అనివారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కార్పొరేటు వ్యక్తులకు రుణమాఫీ చేసిన విధముగా రైతులకు రుణమాఫీ చేయాలని కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయాలని ఉపాధి శ్రామికులకు 200 రోజులు పని దినాలు కల్పించాలని పెరిగిన ధరలకు అనుకూలంగా రోజు వేతనం 700 ఇవ్వాలని పనులు అడిగిన వారందరికీ పనులు చూపాలని జాబు కార్డు లేని వారందరికీ జాబు కార్డులు మంజూరు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని మండలంలో 80 బన్నూరు గ్రామము. తంగడంచ లోఈ కార్యక్రమం నిర్వహించాము ఈ సమస్యను పరిష్కారం చేయని యెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారుహెచ్చరించారు. ఈకార్యక్రమంలో సహ కార్యదర్శి రంగన్న. ఉపాధి శ్రామికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు







ముఖ్య అతిథిగా కుటుంబ సమేతంగా విచ్చేసిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్., గారు.

**రాజమహేంద్రవరం; జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** పోలీస్ కుటుంబాలలో నిండిన నూతనోత్సాహం. సంక్రాంతి సంబరాల్లో భాగంగా పోలీస్ కుటుంబాలకు సంప్రదాయ క్రీడలు మరియు ముగ్గుల పోటీలు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గల పోలీస్ పరేడ్ మైదానంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్., గారు, వారి సతీమణి గారు మరియు కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై భోగి మంటలు వెలిగించి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. నిత్యం పని ఒత్తిడిలో కనిపించే పోలీస్ మైదానం, సంక్రాంతి సందడితో ఒక్కసారిగా పల్లెటూరి వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ అందరూ కలిసి ఆనందాన్ని పంచుకునే గొప్ప సందర్భమని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో కలిగే ఒత్తిడిని తగ్గించి, మానసిక ఉల్లాసాన్ని, నూతనోత్సాహాన్ని నింపుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. ఈ సంక్రాంతి వేడుకల్లో భాగంగా మహిళా పోలీసులు మరియు పోలీసు కుటుంబ సభ్యులు వేసిన రంగవల్లులు (ముగ్గులు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం చివరలో వివిధ పోటీల్లో పాల్గొన్న సిబ్బందికి మరియు వారి పిల్లలకు ఎస్పీ దంపతులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ( ఏ ఆర్) శ్రీ ఎల్. చెంచి రెడ్డి గారు, డీఎస్పీ (ఎస్ బి) శ్రీ బి. రామకృష్ణ గారు, జోనల్ డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐ లు, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఎడ్ల బల ప్రదర్శన పోటీలు



**చిలకలూరిపేట జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత నేత నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని జనవరి 18వ తేదీ నుంచి జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జనవరి 23న యువనేత నారా లోకేష్ జన్మదినం వరకు ఘనంగా నిర్వహించనున్నామని వారు పేర్కొన్నారు.చిలకలూరిపేట పట్టణంలోని గోల్కొండ గార్డెన్ నందు జనవరి 18 నుంచి జనవరి 23 వరకు ఈ జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఒంగోలు జాతి ఎడ్ల జతలు ఈ పోటీలలో పాల్గొననున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు పేర్ని వీరనారాయణ, తేళ్ల సుబ్బారావు, తేలప్రోలు వీరయ్య చౌదరి మరియు యాలం సాంబశివరావు,తెలిపారు. వివిధ కేటగిరీలలో పోటీలు నిర్వహించి ప్రతి కేటగిరీలో 9 బహుమతులు అందించనున్నట్లు వివరించారు. రైతుల సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా ,మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, సీనియర్ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు , కందిమళ్ళ సాంబశివరావు , చిలకలూరిపేట పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్ , మద్దుమాల రవి , మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ , బండారుపల్లి సత్యనారాయణ , కామినేని సాయి బాబా , మద్దూరి వీరారెడ్డి , అంబటి సోంబాబు , తుబాటి శ్రీహరి , దగ్గు మల్లి సాంబశివరావు, అచ్చుకోల విజయభాస్కర్ రావు , మురుకొండ మల్లి బాబు , పూర్ణ చంద్రరావు, వల్లేటి హిమంతురావు , బేరింగ్ మౌలాలి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు ,ఇనగంటి జగదీష్ , కొండా వీరయ్య , కొత్త కోటేశ్వరరావు , షేక్ మస్తాన్ వలి , అవ్వారు లక్ష్మణ్ , నందం చంద్రశేఖర్ , గట్టుపల్లి మాణిక్యారావు , చిన్న నాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాలల చైర్మన్ డాక్టర్ టీ.కే. విశ్వేశ్వరరెడ్డి, ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన సంక్రాంతి సంబరాలు







**రాజమహేంద్రవరం;జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** ముందుగా పుర ప్రముఖులు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ గుడ చైర్మన్ గన్ని కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు అమర్ జహా బేగ్, డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్, కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు షఫీ బేగ్, కేకే సంజీవరావు, డాక్టర్ రాజశేఖర్, కిశోర్‌కుమార్ జైన్, మేడవరపు భద్రం దొర, బెజవాడ రంగారావు, జాలా నటరాజ్, మహమ్మద్ ఫసివుల్లా బేగ్, తాడి సూరిబాబు, కాకర్ల హరిబాబు, రామకృష్ణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మునిసిపల్ కాలనీ వాసులు వెంట రాగా డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి సత్య సౌందర్య మితాక్షి మేఘన్ రెడ్డి లు కలిసి సుందరంగా అలంకరించిన దుగలు,కర్రలను వెలిగించి భోగిమంటలు వేశారు . గంగిరెద్దుల మేళం, హరిదాసు కీర్తనలు, పిల్లల డాన్సులు, ఎడ్లబండ్లు, గుర్రాల స్వారీ కోడిపందాలు, సోదమ్మ వంటివి సంక్రాంతి సంబరాలకు వచ్చిన వారికి కన్నుల విందుగా ఆనందాన్ని కలుగజేసాయి.ఈ సంక్రాంతి సంబరాలకు కర్ర సాము, పొట్టేలు విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఈ సంక్రాంతి సంబరాలకు విచ్చేసిన అతిధులు అందరూ మాట్లాడుతూ టీ కె విశ్వేశ్వర రెడ్డి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ మున్సిపల్ కాలనీ గ్రౌండ్ లో నిర్వహించే సంక్రాంతి సంబరాల కు ప్రతి ఒక్కరిని పిలిచి చేయడం చాలా అభినందనీయమని అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు పెట్టగా వాటిలో మొదటి విజేతగా నిలిచిన పి. సునీతకి ఐదు వేల రూపాయలు, రెండవ విజేతగా నిలిచిన డీ. లాస్యకి మూడు వేల రూపాయలు, మూడవ విజేతగా నిలిచిన ఏ. శ్రావణి కి రెండు వేల రూపాయలు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఇచ్చినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు కి, మాజీ గుడా చైర్మన్ గన్ని కృష్ణ కి, సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి మధు కి, పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బేగ్ కి, డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజుకి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలు అమర్జహ బేగ్ కి, కేకే సంజీవరావుకి, గౌతమి జీవ కారుణ్య సంఘం మాజీ చైర్మన్ బర్రె కొండబాబు కి శాలువా కప్పి, మెమొంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. సంక్రాంతి సంబరాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి విశ్వేశ్వర రెడ్డి సాంప్రదాయ వంటకాలైన అరిస, పోకుండా ఇచ్చినారు. టగాఫ్ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్, డాన్స్ పోటీలు విద్యార్థులకు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మున్సిపల్ కాలనీ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఉత్సాహంగా 16వ రాష్ట్ర స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోలు రాధా పోటీలు

30కి పైగా ఎడ్ల జతలు..





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 14 (అఖండ భూమి న్యూస్) :** సంక్రాంతి సంబరాలలో భాగంగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో భీమావారిపాలెం కోదండ రామాలయం వారి నిర్వహణలో ఉత్సాహంగా జరిగిన సాంప్రదాయ ఎడ్ల బల ప్రదర్శన పోటీలు నిర్వహించారు ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరురైన డి.యస్.పి గోగినేని రామాంజనేయులు పట్టణ సి.ఐ రాంబాబు కాపు సేవా సంఘం వారి ఆధ్వర్యంలో పాల్గొన్న ప్రతి ఎడ్ల జాతికి ఇత్తడి బిందె బకెట్ బహుకరణ చేయడం జరిగినది ఈ రాష్ట్ర స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోలు రాధా పోటీల్లో 30కి పైగా ఎడ్ల జతలు పాల్గొన్నాయి ఈ కార్యక్రమ నిర్వహణా కమిటీ రౌతు శ్రీనివాసరావు ఆళ్ళ శ్రీనివాసరావు ఇక్కుర్తి శ్రీనివాసరావు ఇనపగోళ్ళ రంగారావు కోటికలపూడి సురేష్ జిడుగు శ్రీనివాసరావు భీమా నరసింహారావు, భీమా రాము కత్తి రామకృష్ణ రౌతు రామాంజనేయులు అన్నం శ్రీనివాసరావు ధూళిపాళ్ళ శ్రీనివాసరావు భీమా శంకర్ ఆళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ భరత్ రామ్ ఇంట ఘనంగా భోగి వేడుకలు





**రాజమహేంద్రవరం జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** సాంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా మాజీ ఎంపీ భరత్ రామ్ నివాసం వద్ద కుటుంబ సభ్యుల సమక్షంలో తెల్లవారుజామునే భోగి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు, కార్యకర్తలతో కలిసి భోగిమంటలను వెలిగించి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఓఎన్జీసీ కార్యాలయం సమీపంలోని లఫ్లోరా అపార్ట్మెంట్ వద్ద జరిగిన ఈ భోగి సంబరాల్లో సంప్రదాయ దుస్తులలో పండుగ ప్రత్యేక శోభను సంతరించుకుంది. కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాజీ ఎంపీ భరత్ కి భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ప్రైవేటీకరణ పత్రాలను భోగి మంటలలో వేసి ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిరసన గా వేయడం జరిగింది. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగను ఐక్యత, ఆనందాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మాజీ ఎంపీ భరత్ రామ్ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైసీపీ నేతలు దహనం చేయాల్సింది జీవోలు కాదు.. తమలోని విద్వేష లక్షణాలు.. వినాశనకర ఆలోచనల్ని: ప్రత్తిపాటి

జీవోలు కాల్చినంత మాత్రాన.. పేదలకందే నాణ్యమైన వైద్యసేవల కార్యాచరణ నిలిచిపోదు.

పీపీపీ విధానాన్ని దిల్లీలో ఆమోదించి..రాష్ట్రంలో వ్యతిరేకించడం వైసీపీ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం.



**చిలకలూరిపేట జనవరి 14 ( అఖండ భూమి న్యూస్):** "జగన్ మెప్పుకోసం వెంపర్లాడే క్రమంలో వైసీపీనేతలు రోజురోజుకీ విచక్షణా జ్ఞానం కోల్పోతున్నారు. ప్రజామోదం పొందిన పాలకుల నిర్ణయాల్ని వ్యతిరేకిస్తూ ప్రజల్లో పలుచన అవుతున్నారు. పీపీపీ విధానంపై కోటిసంతకాల సేకరణ పేరిట ప్రజల్లో అభాసుపాలైనా వారిలో మార్పురాలేదు. భోగి మంటల్లో వైసీపీనేతలు దహనం చేసింది పీపీపీ జీవోలుకాదు.. ఏళ్లనుంచి వారిలో గూడుకట్టుకు పోయిన అసత్యాలు.. అబద్ధాలను. వైసీపీ నేతలు దహనం చేయాల్సింది పీపీపీ జీవోలు కాదు... తమలోని విద్వేష లక్షణాల్ని.. వినాశకర ఆలోచనల్ని. ప్రజలు మెచ్చే పాలకుల నిర్ణయాలపై అసంతృప్తి.. తిరుగుబాటు, వైసీపీ సిద్ధాంతమా లేక జగన్ స్వార్థ రాజకీయమో ఆ పార్టీనేతలే చెప్పాలి. పీపీపీ మోడల్ సాధ్యాసాధ్యాలు, తద్వారా కలిగే ప్రయోజనాలపై కేంద్రం నియమించిన కమిటీసభ్యులుగా ఢిల్లీలో విధానాన్ని సమర్థించడం.. రాష్ట్రంలో వ్యతిరేకించడం వైసీపీ రెండు నాల్కల ధోరణి కాదా? మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రాద్ధాంతం.... ముమ్మాటికీ వైసీపీ విషప్రచారమే. వైద్యసేవల కార్యాచరణ నిలిచిపోదు. పీపీపీ జీవో ప్రతుల్ని కాల్చినంత మాత్రాన పేదలకు నాణ్యమైన వైద్యసేవల కార్యాచరణ నిర్ణయం నిలిచిపోదు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య నమూనాతో కూడిన అభివృద్ధిని వ్యతిరేకించడమంటే... పేదల ఆరోగ్యంతో చెలగాటమాడటం.. రాష్ట్ర వైద్యరంగ ప్రగతికి తూట్లు పొడవడమే అవుతుంది. అభివృద్ధి, సంక్షేమానికి అడ్డుపడే అంతుచిక్కని వ్యాధి నుంచి బయటపడనంతకాలం వైసీపీనేతలు ఇలాంటి ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ, ప్రజల్లోచులకన అవుతూనే ఉంటారు.అని మాజీమంత్రి ప్రత్తిపాటి బుధవారం ఒక ప్రకటనలో ఎద్దేవాచేశారు.

# పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ప్రధాన్యత



మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో రూ. 5 కోట్ల నిధులు మంజూరు

రెండు ముస్లిం కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రూ. 60 లక్షలు కేటాయింపు

ప్రత్తిపాటి కి పట్టణ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ షేక్ రఫాని

**చిలకలూరిపేట జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** చిలకలూరిపేట పట్టణాభివృద్ధికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కృతనిశ్చయంతో ఉన్నారని, ప్రజల అవసరాలు, ఆయా వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీకి రూ. 5కోట్లు స్పెషల్ గ్రాంట్ కింద నిధులు మంజూరు చేయించారని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. బుధవారం ఆయన ఛాంబర్‌లో మున్సిపల్ కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, జాలాది సుబ్బారావులతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రఫాని మాట్లాడుతూ ముందుగా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో మంజూరు చేయించిన రూ. 5కోట్లతో అత్యవసర పనుల ప్రాతిపదికగా వినియోగిస్తామని వెల్లడించారు. గతం నుంచి పట్టణంలో ముస్లిం మైనార్టీ ప్రజలు ఎక్కువగాఉన్న మద్దినగర్, సుభానీనగర్ ప్రాంతాలలో ఉన్న కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధి కోసం ప్రయత్నిస్తున్నానని, ఈ క్రమంలో ఎమ్మెల్యే వీటి అభివృద్ధి ఒక్కో దానికి రూ. 30లక్షలు చొప్పున నిధులు మంజూరు చేశారని వివరించారు. ముస్లిం మైనార్టీ వర్గాల ప్రజలకు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి, వివహాది శుభకార్యాలు చేసుకోవడానికి ఇవి అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నిత్యం ప్రజలతో మమేకమౌతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని, రూ. 5 కోట్లతో పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చున్నారు. రానున్న మంత్రి వర్గ విస్తరణలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కోరారు.

# నాలుగు రోజు ఎడ్ల పందెల విజేతలకు నగదు బహుమతులు

కె రోజా, సాకే శైలజానాథ్,మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి,అద్దంకి వైసీపీ ఇంచార్జ్ చింతలపూడి అశోక్ కుమార్,రాష్ట్ర ఐటి వింగ్ ప్రెసిడెంట్ సునీల్







**యర్రగొండపాలెం జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి సంబరాలలో బాగంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి ఎడ్ల పందెల పోటీలకు బుధవారం వైపాలెం జనసంద్రంగా మారింది.వైపాలెం చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ప్రజలు ఎడ్ల పందెలు తిలకించేందుకు తండోపతండాలుగా తరలివచ్చారు.ఈ ఎడ్ల పోటీలకు ముఖ్య అతిధులుగా మాజీ మంత్రులు ఆర్ కె రోజా, సాకే శైలజానాథ్,మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి,అద్దంకి వైసీపీ ఇంచార్జ్ చింతలపూడి అశోక్ కుమార్,రాష్ట్ర ఐటి వింగ్ ప్రెసిడెంట్ సునీల్ రెడ్డి పాల్గొని సీనియర్ విభాగం ఎడ్ల పోటీలు ప్రారంభించారు.ఇంత పెద్ద ఎత్తున ఎడ్ల పందెలు నిర్వహించి వైసీపీ సత్తా రాష్ట్రం మొత్తం చూసేలా మరోసారి నిరూపించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ను అభినందించారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతులను రాజుగా చేయాలనే ఆలోచనతో వారికి అండగా ఉండేందుకు అనేక పథకాలు ప్రారంభించారని గుర్తు చేశారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన సిద్ధాంతంతో రైతాంగానికి మేలు చేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు.అయితే కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి ఒక దుర్మార్గపు పరిపాలన అందిస్తున్నారని విమర్శించారు.కనీసం రైతులకు యూరియా కూడా అందించలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆరోపించారు.వ్యవసాయం దండగ అన్న ఈ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులను ఎలా పట్టించుకుంటాడని అన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ వైసిపి నేతలపై అక్రమ కేసులు పెడుతూ బెదిరిస్తున్నారని ఆరోపించారు.జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న,లేకున్నా సింహం సింహమే అన్నారు.ఈ ఎడ్ల పోటీలలో 12 జతల ఎడ్లు పాల్గొనగా మొదటి బహుమతి రూ.1,50 నుండి 9వ జత వరకు విజేతలాగా నిలిచిన వారికి నగదు బహుమతులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల నుండి వైసీపీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మూసి కెనాల్ బ్రిడ్జ్ 6శిథిలరౌ ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం

లారీ ప్రమాదం తర్వాత నిలిచిన స్కూల్ బస్సు సేవలు

గ్రామస్థుల అభ్యర్థనపై బ్రిడ్జ్ పరిశీలించిన ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డ



**సూర్యాపేట రూరల్, జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** కొన్ని రోజుల క్రితం పిల్లలమర్రి గ్రామం పరిధిలోని మూసి కెనాల్ బ్రిడ్జ్ వద్ద జరిగిన లారీ ప్రమాదం తర్వాత బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరడంతో స్కూల్ బస్సులు రాకపోకలు నిలిచిపోయి, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్థుల అభ్యర్థన మేరకు ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సోమవారం సంఘటన స్థలాన్ని సందర్శించి బ్రిడ్జ్ పరిస్థితిని పరిశీలించారు. ఈ బ్రిడ్జ్ మీదుగా రోజూ విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు ప్రయాణిస్తారని, ప్రస్తుతం బ్రిడ్జ్ దెబ్బతినడం వల్ల విద్యార్థులు స్కూళ్లకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అలాగే అత్యవసర సేవలకు కూడా తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని తెలిపారు. బ్రిడ్జ్ పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని లేదా తాత్కాలిక ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జ్ మరమ్మతులకు అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల భద్రతే ముఖ్యమని, ముఖ్యంగా విద్యార్థుల రాకపోకలకు తక్షణ పరిష్కారం అవసరమని పేర్కొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటించి, వాహనాలను నడపాలి

ఎస్సై వెంకట్ రెడ్డి పిలుపు...



**అడ్డగూడూర్ జనవరి 14. (అఖండభూమి న్యూస్):** వాహనాలు నడిపేటప్పుడు ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ, ట్రాఫిక్ నిబంధనలకు అనుకూలంగా వాహనాలను నడపాలని ఎస్సై వెంకట్ రెడ్డి వాహనదారులకు సూచించారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఆయన వాహనదారులకు, ఆటో కార్మికులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాన్ని నడిపేటప్పుడు సెల్ఫోన్లో మాట్లాడకూడదు అని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే ప్రమాదాలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే వెంటనే సహాయక చర్యలు అందించి, వైద్యం కోసం హాస్టల్ కు తీసుకువెళ్లాలని సూచించారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ వాహనాలను నడిపేటప్పుడు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహన దారులు తలకు హెల్మెట్ ధరించి, వాహనాలు నడపడం వలన కలిసొచ్చే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు, వాహనదారులు, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# కుమారస్వామి గౌడ్ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకోవాలి

సిపిఎం మండల కార్యదర్శి జహంగీర్....



**తుర్కపల్లి జనవరి 14. (అఖండభూమి న్యూస్):** నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం పోరాడి అమరులు అయిన ఎరుకల కుమారస్వామి గౌడ్ పోరాట వారసత్వాన్ని నేటి తరం యువత ఆదర్శంగా తీసుకొని, ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు ఎరుకల కుమారస్వామి గౌడ్ 34వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థూపం దగ్గర నిర్వహించిన వర్ధంతి సభ కార్యక్రమానికి గ్రామ శాఖ కార్యదర్శి దారుల దుర్గయ్య అధ్యక్షత వహించగా ఆయన గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ తో కలిసి మాట్లాడుతూ భూస్వాములు, పెత్తందారులకు ఎదురు తిరిగి, రైతు కూలీల, పేద ప్రజల హక్కుల కోసం కుమారస్వామి గౌడ్ అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయన కలలుగన్న సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎరుకల కుమారస్వామి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు, యువతులకు చీరల పంపిణీ చేశారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కొండ లింగయ్య గౌడ్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్మికులహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్, దత్తాయపల్లి, వేల్పుపల్లి మాజీ సర్పంచులు వీసం రాజయ్య, గులోతు శక్రు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటి మల్లేష్ యాదవ్, జేరిపోతుల నరేందర్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల కొండారి పావని పరమేష్, నల్ల రాజు, ధ్యానబోయిన రాణి, పోచయ్య, ధ్యానబోయిన నవీన్, గుంటి రాజు, గ్రామపుర ప్రముఖులు కొండారి భగవంత్, పాల బాలిశెట్టి గౌడ్, చంద్రయ్య గౌడ్, దొమిటిక బాలరాజు, తాడూరి శ్రీనివాస్ రెడ్డి, గుజ్జ రాజమల్లయ్య, కుమారస్వామి గౌడ్ సతీమణి లింగమ్మ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# వలసంపేటలో ఎడ్ల బండ్లు పోటీలను దిగ్విజయం చేయండి

ప్రగడ కృష్ణ బాబు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల వలసంపేట అనే దార గంగవరం గ్రామంలో మకర సంక్రాంతి ని పురస్కరించుకొని జనసేన పార్టీ సీనియర్ నాయకులు ప్రకట కృష్ణ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం నాతవరం గ్రామ శివారు ఏకే అగ్రహారం మరిడి తల్లి అమ్మవారి గుడి వెనుక భాగం ఉన్న గల ఖాళీ స్థలంలో జిల్లాస్థాయి ఎడ్లబండ్లు పోటీలను నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మండలంలో నాయకులు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రాజన్న వీర సూరి చంద్ర అల్లాడ సురేషు పంచాద హరినాథ్ ఊడి చక్రవర్తి టిడిపి నాయకులు అప్పన్న విజయ్ కాసిపు నూకరాజు జనసేన నాయకులు గుడివాడ కృష్ణ జనసేన మండల పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ మంగళ భాస్కర్ కూటమి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రైతుల పండగైన సంక్రాంతి శోభ ప్రతి గడపలో వెల్లివిరియాలి: ప్రత్తిపాటి

రైతులకు లాభాల పంట చేతికందాలని ఆకాంక్షిస్తున్నాను

ప్రతి ఒక్కరికీ సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు



**చిలకలూరిపేట జనవరి 14( అఖండ భూమి న్యూస్):** " నియోజకవర్గ ప్రజలకు, కూటమి నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు. రైతుల పండుగైన సంక్రాంతి శోభతో పల్లెల్లో సంతోషం వెల్లివిరియాలి. భూమిని నమ్ముకొని బతికే ప్రతి రైతు కుటుంబానికి ఈ సంవత్సరం మేలు జరగాలి..లాభాల పంటలు చేతికందాలి. సంప్రదాయాలతో కూడిన పల్లె పండుగ ప్రతి ఒక్కరిలో జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి. ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం పెంపొందించాలి. రైతు కష్టాన్ని గుర్తించి..రైతును రాజును చేయాలన్న సంకల్పంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలో జరుపుకునే ప్రతి సంక్రాంతి, రాష్ట్రానికి, ప్రజలకు ఎనలేని సంతోషాలు, సమృద్ధి, శ్రేయస్సు, శాంతిని అందించాలని కోరుకుంటున్నాను. పండుగ సంతోషాలకోసం స్వగ్రామాలకు తరలివచ్చే యువత.. కేవలం కాలక్షేపాలకే పరిమితం కాకుండా.. పుట్టిన ఊర్ల ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరుతున్నాను. రైతు కుటుంబాల పిల్లలు, తమ తండ్రులు, తాతలను నూతన సాగు పద్ధతుల వైపు మళ్లించేందుకు తమవంతు కృషి చేయాలి. గ్రామాల అభివృద్ధికోసం పాటుపడుతున్న పాలకుల నిర్ణయాల అమలుకు అవసరమైన ఆలోచనల్ని అందించాలి. సాగు బాగు, పల్లె ప్రగతే రైతుకు, రాష్ట్రానికి ఎనలేని మేలు చేస్తుందని రైతుబిడ్డగా నా గట్టి నమ్మకం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఏడుకొండలు కుటుంబాన్ని పరామర్శించిన అనగానీ సత్యప్రసాద్ సోదరుడు శివ ప్రసాద్



**( రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ : సిహెచ్ రాంబాబు.జనవరి :14 అఖండ భూమి న్యూస్)** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటుందని బాపట్ల పార్లమెంటరీ ఆర్గనైజరీ సెక్రటరీ మల్లాది రామకృష్ణ అన్నారు. మండలంలోని గూడవల్లి లో రాయన ఏడుకొండలు మాతృమూర్తి చిలకమ్మా మంగళవారం సాయంత్రం మృతిచెందగా బుధవారం ఉదయం మండలంలోని టిడిపి నాయకులు భౌతిక కాయాన్ని సందర్శించి ఏడుకొండలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ ,సోదరుడు శివప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు తాత ఏడుకొండలు సహకారంతో 10000 రూపాయలు, బులుసులపాలెం నాయకులు కొనకాల రవి కిరణ్ 5000 రూపాయలు కలిపి మొత్తం 15 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేసి సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రభుత్వపరంగా తగిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని డిసి చైర్మన్ ఎంఆర్కే మూర్తి అన్నారు. కార్యక్రమంలో రేపల్లె మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వీరంకి సాంబశివరావు, వీరంకి వెంకట శివ, గ్రామ ఉపసర్పంచ్ పాగోలు కోటేశ్వరరావు, రాయన కృష్ణారావు, వీరంకి బుల్లయ్య ,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంఘ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

# ఆలమూరు అయ్యప్పస్వామివారి మకర జ్యోతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆలమూరు, జనవరి 14(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు అయ్యప్ప స్వామి వారి మకర జ్యోతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారుకు ఆలయ కమిటీ, కూటమి నాయకులు సాదర స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బండారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మకర జ్యోతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. కోలాటం ప్రదర్శించిన బృందాలను అభినందించి సత్కరించారు. 33 సంవత్సరాలుగా మకరజ్యోతి ఉత్సవాలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీని అభినందించారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ఎస్ ఐ టి.అనిల్ కుమార్



**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ సిహెచ్ రాంబాబు. జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** వాహనదారులు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని ఎస్సై టి అనిల్ కుమార్ అన్నారు. బుధవారం చెరుకుపల్లిలో వాహనాల రోజువారి తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపరాదని, వాహన ధ్రువీకరణ పత్రాలు లేకుండా, ముఖ్యంగా లైసెన్సు లేకుండా వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో నడపరాదని నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన వాహందారులకు తెలిపారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాల నడిపే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని కఠినమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. తనిఖీలలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అఖండ భూమి

గురువారం 15- 01 - 2026

# గ్రామానికి ఒక్కడు చాలు

-ఎవ్వరి మాట వినడు-ఎంత దూరమైనా వెళతాడు..

-బెదిరింపులకు భయపడడు-ఒంటరి పోరాటం చేస్తాడు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్,తనకు తనే సాటి తనకు ఎవరి సహాయం అక్కర్లేదు, ఏదైనా చేయాలనిపిస్తే ఇక వెనక్కి తగ్గడు. ఎవరి మాట వినడు, ఎంత దూరమైనా వెళతాడు. దానికోసం ఒంటరి పోరాటం చేస్తాడు. అతనే నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం నందిపేట్ మండలం వెల్మల్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు భోగ రాములు స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచి పదవికి పోటీ చేయడానికి సిద్ధమయ్యాడు. చిల్లర విడిసి సంఘం నుండి 40 లక్షలు ఉన్నవారు ఒక్కరే నామినేషన్ వేయాలని చిల్లర సంఘం విడిసి తీర్మానించడంతో సహించని భోగ రాములు వ్యతిరేకిస్తూ నందిపేట్ మండల పరిషత్, పోలీస్ స్టేషన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, హైదరాబాద్ ఎన్నికల కమిషన్, మానవ హక్కుల కమిషన్లకు ఆధారాలతో ఫిర్యాదు చేశాడు. ఆ తరువాత ఎలాగోలా సర్పంచ్ పదవికి నామినేషన్ వేశాడు. తమను కాదని నామినేషన్ వేసిన భోగ రాములు కు ఎవరు మద్దతు ఇవ్వవద్దని, తమను కాదని ఎవరైనా మద్దతిస్తే జరిమానా విధిస్తామని చిల్లర సంఘం విడిసి తీర్మానం చేసింది. సర్పంచ్ ఎన్నికలు అయిపోయాక గత డిసెంబర్ 29న చిల్లర సంఘం విడిసి సభ్యులు చట్ట వ్యతిరేకంగా బెల్ట్ షాప్, చికెన్ సెంటర్లకు వేలంపాట నిర్వహించగా దీన్ని వ్యతిరేకిస్తూ భోగ రాములు ఆధారాలతో సహా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో చిల్లర సంఘం విడిసి సభ్యులపై పోలీసులు ఈనెల 11న పొలాస ముత్యం, బూరిపల్లి గంగాధర్, సగ్గం నారాయణ, శివ సారీ మురళి, చేపూరి యాద గౌడ్, శేఖర్ గౌడ్, మరికొంతమంది సభ్యులపై 308(3) ఆర్/డబ్ల్యూ 3(5) బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. భోగ రాములు కు కొందరు బెదిరించిన వెనక్కి తగ్గకుండా, తనకు ఎవరి మద్దతు లేకున్నా, తోడు రాకున్నా పట్టుదలతో ధైర్యంగా ఎదుర్కొని సాధించాడు. ఇలాంటివారు గ్రామానికి ఒక్కడుంటే చాలని గ్రామస్తులు, రాజకీయ పార్టీల నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందిస్తున్నారు.

## కుల, మతాలకు అతీతంగా యువత కలసిపోవాలి





**వలిగొండ జనవరి 14. (అఖండభూమి న్యూస్):** కుల, మతాలకు అతీతంగా నేటి యువత కలసి మెలసి జీవించి, గ్రామాల అభివృద్ధి కోసం దోహదపడాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులం, మతం పేరుతో అధికారంలోకి వచ్చి, మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు కుట్రలు చేస్తున్నదని మండిపడ్డారు. అవకాశవాద రాజకీయాలను తిప్పి కొట్టి, దోపిడి రహిత సమ సమాజ నిర్మాణం కోసం యువత సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు....

## చైనా మాంజా అమ్ముతున్న ముగ్గురిపై హత్యాయత్నం కేసు నమోదు

-18 వేల విలువగల చైనా మాంజా స్వాధీనం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా అమ్మ వద్దని, హత్యాయత్నం కేసు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించిన వినకుండా చైనా మాంజ అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులపై బుధవారం ఆర్మూర్ పోలీసులు కేసులు నమోదు చేశారు. గాలిపటాలు అమ్మే షాపుల్లో పోలీసులు తనిఖీ చేయగా సాయి కృష్ణ షాపులో 19 చైనా మాంజ బండిల్స్ లను జప్తు చేసి, నారాయణ, రవిలను అదుపులోకి తీసుకొని విచారించగా నిజామాబాదులో హెూల్ సేల్ షాపు యజమాని జహీర్ ఖాన్ అనే వ్యక్తి నుండి చైనా మాంజ ను తీసుకొచ్చినట్లు చెప్పడంతో ముగ్గురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. మాంజ విలువ సుమారు 18 వేల రూపాయలు ఉంటుందన్నారు. ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఎవరైనా అమ్మితే అలాంటి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దోమకొండను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి.

- దోమకొండ సర్పంచ్ ఐరేణి నరసయ్య



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ పాత తాలూకా కేంద్రంను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసేలా కృషి చేయాలని బుధవారం దోమకొండ సర్పంచ్ ఐరేణి నరసయ్య ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని ఆయన నివాసంలో కలసి వినతి పత్రం అందజేశారు. దోమకొండ గతంలోనే సమితిగా, తాలూకాగా కొనసాగిందని దోమకొండకు ఒక చరిత్ర ఉన్నట్లు వివరించారు. ఇన్చార్జి మంత్రి సీతక్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి దోమకొండను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. అలాగే ఈనెల 30న దోమకొండలో నిర్వహించే ఊర పండగ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఎంపీ సురేష్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, రాష్ట్ర నాయకులు ఇలియాస్ కు మర్యాదపూర్వకం కలిసి విన్నవించారు. ఊర పండుగకు ఇంచార్జ్ మంత్రి సీతక్క హాజరయ్యేందుకు కృషి చేయాలని షబ్బీర్ అలీ తో కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సీతారాశీ మధు, రాజేందర్, స్వామి, మల్లేశం, శంకర్, సంతోష్, లింగం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మదాబాద్‌లో మహిళల ముగ్గుల సందడి గ్రామపంచాయతీ కార్యాలయం కళకళ



**మహమ్మదాబాద్. జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం మహిళల సృజనాత్మకతకు వేదికైంది. సర్పంచ్ రామ్‌లాల్ ఆధ్వర్యంలో గ్రామ మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివిధ కాలనీల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో ప్రాంగణాన్ని కళకళలాడించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామ్‌లాల్ మాట్లాడుతూ, భారతీయ సంప్రదాయాలను కాపాడటంతో పాటు మహిళల్లోని కళాత్మక ప్రతిభను వెలికి తీసేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు. పోటీల ముగింపులో ఉత్తమ ముగ్గులు వేసిన మహిళలను ఎంపిక చేసి సర్పంచ్ రామ్‌లాల్ స్వయంగా బహుమతులు అందజేశారు. విజేతలను అభినందిస్తూ భవిష్యత్తులోనూ మహిళల కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పవన్, వార్డు మెంబర్లు కేశవులు, రహీం పాల్గొని మహిళలను ప్రోత్సహించారు. గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నాటి సాంప్రదాయాలు ఏమాయే....

ఆధునిక పోకడలతో సాంప్రదాయాలకు దూరం అవుతున్న నేటి యువత....

**ఆలేరు జనవరి 14. (అఖండభూమి న్యూస్):** భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా ప్రతి ఇంటి ముందు గోబ్బేమ్మలను ఏర్పాటుచేసి, నవధాన్యాలతో పాటు, రేగు పళ్ళు, ఇతర సాంప్రదాయ పద్ధతులను గతంలో పాటించేవారు. కానీ ఆధునిక ప్రాచ్చత పోకడలతో గత సాంప్రదాయాలకు మనం దూరం అవుతున్నాం. రేగుపండ్లు ఎటుపాయే, నాటు చిక్కుడుకాయలు ఎక్కడికి వెళ్లే, నాటు దోసకాయలు మనకు ఎందుకు దూరం అయ్యాయి, బంతిపూలు మనకు అసలు కానరాకుండా ఎందుకు పోతున్నాయి. తురక బంతిపూలు ఏమాయే, మందార పూలు మల్ల వచ్చేనా. పూర్వం ఆడపిల్లల అందాలు తిరిగి వచ్చేనా. చెప్పాలంటే చాంతాడంత ఉంటుంది. తెలుగు రాష్ట్రాల, తెలుగు ఆడపిల్లల పండుగ, తెలుగు సంవత్సర భోగి సంక్రాంతి పండుగ రానే వచ్చింది. ఇంటిముందు అనేక రకాల ముగ్గులతో, రంగులు అద్ది, రకరకాల గొబ్బెమ్మలను పూలతో అలంకరించి, అర్ధరాత్రి వరకు పనులు చేసే ఆడపిల్లలు, తెల్లవారుజామున శంకరుడు తన త్రిశూలంతో ముగ్గులు వేసిన వాటిపై నుండి వెళ్తాడని ప్రతీక. ఆ ఇంటి ముందు నుంచి వెళ్తే ఆ ఆడపిల్లలకు మంచి జరుగి, మంచి భర్త వస్తాడని పెద్దలు



చెప్పేవారు. భోగి పండుగ రోజు కొత్తగా వచ్చిన పంటల ధాన్యాలను వండి, వాటిని కోడి కూత కాలంలోనే ఆ వండిన భోగి పూల గాలను తమ పంటచేలపై చల్లి, ఆ రైతులు ఇంటికి వచ్చి, కాళ్లు, చేతులు కడుక్కొని తమ భార్య పెట్టిన పిండి వంటలను తిని ఆనందించేవారు. ఆడపిల్లల ఆనందం, చిన్నపిల్లల సంతోషం, సంక్రాంతి పండుగ సంబరాల పదవుల పండుగ గా అభివర్ణించేవారు. కనుమ పండుగ రైతు కుటుంబాలలో అరకలు దున్నే ఎద్దులను, పశువులకు స్నానం చేయించి, పూజలు చేసి, కుంకుమ, పసుపు చల్లి, వాటి కాళ్లు మొక్కి సాంప్రదాయం ఉండేది. రైతులు వాటికి కడుపునిండా మీద పెట్టి ఆరోజు వాటితోనే ఏ పని చేయించకుండా ఖాళీగా ఉంచేవారు. భోగి, సంక్రాంతి, కనుమ ఈ మూడు రోజుల పండుగలను సేద్యం చేసే రైతులు పశువులను రోజువారి కంటే ఎక్కువగా కడుపునిండా మీద పెట్టి, నీళ్లు పోసి వాటిని కాపాడుకుంటారు. అరగదున్నే ఎడ్లు సంవత్సరం మొత్తం కూడా రైతన్నలతో సేద్యంలో పాల్గొని రైతులకు తోడునీడగా ఉంటాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా వాటిని పవిత్రంగా భావించేవారు. ఆ సాంప్రదాయాలను నేటి ఆధునిక సమాజం దూరం చేయడం వలన అనేక దుష్పరిణామాలు వచ్చే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు....

# వికసితభారత్ జి రామ్ జి పేరుతో తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలి



సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో వికసిత భారత్ జీ రాంజీ చట్టం ప్రతుల దగ్ధం...

**భూదా పోచంపల్లి జనవరి 14. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది మంది వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తూ, సామాజిక, ఆర్థిక భద్రతను కల్పించేందుకు దోహదపడుతూ రైతాంగానికి, వ్యవసాయ రంగానికి అనుసంధానంగా ఉంటూ వస్తున్న గొప్ప చట్టాన్ని కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ నాయకులు అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని దంతూరులో వికసితభారత్ జి రామ్ జి చట్టం ప్రజలను వారు భోగిమంటలలో దగ్ధం చేసిన అనంతరం మాట్లాడుతూ వికసిత భారత్ జి రాంజీ నూతన పథకం మూలంగా రాబోయే కాలంలో వ్యవసాయ కూలీలకు, రైతాంగానికి, అన్ని వర్గాల ప్రజలకు తీరని నష్టాలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా వలసలు తిరిగి పునరావృతం అవుతాయని అన్నారు. ఉపాధి హామీ పథకం రద్దు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం మోసపూరితంగా ప్రజలను నట్టేట ముంచేందుకు ఉపాధి హామీ కొత్త పథకాన్ని మన ముందుకు తీసుకు వస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలను రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పార్లమెంటులో మోడీ ప్రభుత్వం ఆమోదిస్తూ తీసుకువచ్చిన బిల్లుల మూలంగా ప్రజా, రైతు, కార్మిక, జీవన విధానాలను, దేశ భవిష్యత్తుకు పెను ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభలో జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని ఆమోదించడం వరకే పరిమితం అయిందని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ, ఏఐకేఎంఎస్ నాయకులు పోతగల్ల నరసింహ, కొత్త బాబు యాదవ్, పందుల సత్తయ్య, గంగాధరి రాములు, కొత్త సత్తయ్య, గంగాధరి రాములు, గోదాసు యాదయ్య, కమ్మలపల్లి బుచ్చయ్య, గంగాధరి లింగస్వామి, పాక నరసింహ, ఉడుతల భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు...

## మామూళ్ల మత్తులో మునిగితేలుతున్న ఫారెస్ట్ అధికారులు

- ఫారెస్ట్ అధికారులపై చర్యల శూన్యం....
- భారీ వృక్షాలు నరికి రోడ్లు వేసినా ఫారెస్ట్ అధికారుల చర్యలు లేవు
- సమస్య ఎదురయ్యేసరికి జలపాతాలకు దారి అంటూ గేట్లు ఏర్పాటు
- రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరో



**మణుగూరు, జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా మణుగూరు ఫారెస్ట్ అధికారులు కళ్ళు ఉండి చూడలేని కబోదుల్లా వ్యవహరిస్తున్నారని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ బుధవారం అన్నారు. కళ్ళముందే ఇసుకాసురులు అడవి నంత నాశనం చేస్తుంటే పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అప్పుడేమో దగ్గరుండి వృక్షాలన్నిటిని నరికించి డబుల్ రోడ్డు వేయించిన అధికారులు అన్ని అనుమతులు ఉన్నాయంటూ దర్జాగా పనులకు సహకరించారన్నారు. కలెక్టర్ అనుమతులు ఇచ్చాడని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు నగదును సమకూర్చడం కోసం చెక్ పోస్టు కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం జరిగిందన్నారు. ఈ రోడ్లకు పలువురు నాయకులు, ప్రజలు తిరగబడడంతో ఫారెస్ట్ అధికారులు ఇప్పుడు ప్లేట్ పిరాయించారన్నారు. మామూళ్ల మత్తులో ఫారెస్ట్ అధికారులు రోడ్లకు సహకరించారన్నారు. ఇప్పుడు ఎలాంటి అనుమతులు లేవంటూ ఆ రోడ్డు మార్గాన్ని జలపాతాలకు దారులంటూ గేట్లను ఏర్పాటు చేశారన్నారు. అప్పుడున్న కలెక్టర్ అనుమతులు ఇప్పుడు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. పేద ప్రజలకు సహకరించని అధికారులు భారీ మొత్తంలో నగదు తీసుకొని బడా బాబులకు సహకరించి సుమారు ఏడు కిలోమీటర్ల మేర అడవిని నరికి రోడ్లు నిర్మించడంలో ఇసుకసురులకు అండగా నిలిచారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇంత జరుగుతున్నా ఫారెస్ట్ ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదో అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా రోడ్డు నిర్మించడంలో భాగస్వామ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## నూతన చికెన్ సెంటర్ ప్రారంభించిన వశ్రీజ భాస్కర్



**చందూరు మండలంలోని జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** కొండాపురం గ్రామంలో నూతనంగా రిషి చికెన్ సెంటర్ ప్రారంభోత్సవంనికి విచ్చేసిన జుశ్రీజ ఫౌండేషన్ అధినేత భాస్కర్, కొండాపురం గ్రామ సర్పంచ్ గిరి కరుణాకర్ , కంటెస్టడ్ సర్పంచ్ అభ్యర్థి భీమరాజు నర్సింగ్ , గ్రామ ప్రజలు , యువకులు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రాపరేటర్ ఇరిగి నాగరాజు ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేశారు...

## దర్శకుడు సాయిలుకు స్వగ్రామంలో ఘన సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** రాజు వెడ్స్ రాంబాయి చిత్ర దర్శకుడు కాంపాటి సాయిలును ఇల్లందు మండలం కొమరారంలో ఘనంగా సన్మానించారు. దర్శకుడు సాయిలు సినిమా విజయం తర్వాత తొలిసారి స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మారుమూల గ్రామం నుంచి సినీ నేపథ్యం లేకుండా దర్శకుడిగా ఎదగడం గర్వకారణమని ఆయన ప్రతిభను గ్రామస్థులు కొనియాడారు.

## ఆంధ్రా,తెలంగాణ సరిహద్దుల్లో ముమ్మర వాహన తనిఖీలు

- ఎస్సై మేడ ప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీలు



**బూర్గంపహాడ్, జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రానికి సమీపంలో గల ఆంధ్ర తెలంగాణ సరిహద్దు అయిన బూర్గంపహాడ్ బ్రిడ్జి సమీపంలో ఎస్సైమేడ ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ముమ్మరంగా ప్రత్యేక వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఎస్సై ప్రసాద్ వాహన దారులకు గల వాహన పత్రాలు పరిశీలన చేస్తూ వాహన దారులకు పలు సలహాలు సూచనలు చేయడంతో పాటు ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని,షీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, వేగంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని, వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని వాహనదారులకు సూచించారు.

## హిందూ సంస్కృతి సంప్రదాయాలు భావి తరాలకు అందిద్దాం

ఆర్ఎస్ఎస్ కోస్గి ఖండ సహ్ కార్యవహ్ గాజుల కృష్ణయ్య.



**గండీడ్. జనవరి 14. (అఖండ భూమి న్యూస్ ) :** హిందూ సంస్కృతి సంప్రదాయాలు పండుగల విశిష్టతను భావి తరాలకు అందజేద్దామనిఆర్ఎస్ఎస్ కోస్గి ఖండ సహ్ కార్యవహ్ గాజుల కృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం సెల్కర్పేట్ ఆర్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ఉత్సవ వేడుకలకు ముఖ్య వక్తగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన పూర్వికులు చేపట్టిన ప్రతి పండుగ కార్యక్రమనికి ఒక విశిష్టత ఉందని సంక్రాతి పండుగ ప్రకృతి కీ మమేకమై ఉందన్నారు. మకర సంక్రాతి పాత ధానానికి స్వస్తి పలికి కొత్త ధానానికి స్వాగతశీ పలికే దివ్యమైన రోజు. పంటలతో లోగిల్లు కళకళలాడుతూ లక్ష్మి దేవి ని ఆహవ్వ నించిన రోజు. భోగి,కనుమ, మకర సంక్రాతి వేడుకలు పుణ్యకాలం అయినా ఉత్తరాయణ కాలంలో వస్తాయి. ఇప్పటి నుంచి పుణ్య కాల గతులు ప్రాప్తిస్తాయి. శ్రీ మహా విష్ణువు అవతారంలో వామన అవతారం నాకు భలి చక్రవర్తి మూడు అడుగుల నేలను దానం చేసి వామనుని మూడవ పాదముచే పాతాళమునకు భలి ని అనగాదొక్కిన బుధవారం గంగా మాతను స్వర్గం నుండి దిగివచ్చి భగీరథుని వెంట పయనించి, సాగరమున కలిసిన రోజు సంక్రాతి దినమే. ఈ రోజు తీసుకునే నువ్వులు బెల్లం అర్థం స్నేహ బంధం యొక్క కలయిక భోగి పండుగ రోజు చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వాదించడంతో పాటు శనిగలు, రేగి పండ్లు, పూలు నాణ్యలు పోసి పిల్లలు ఆరోగ్యాంగా ఉండాలని మహా విష్ణువు ఆశీస్సులు వస్తాయని ఆశిస్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గిరామోని శ్రీనివాసులు విహెచ్ పి గ్రామ అధ్యక్షులు స్వయం సేవకులు పాల్గొన్నారు. ??

## తెలంగాణ రాజ్యాధికార పార్టీకి కత్తెర గుర్తు -- ప్రజల ఆశలకి ప్రతీక

సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన వట్టే జానయ్య యాదవ్



**సూర్యాపేట, జనవరి 14, (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీకి భారత ఎన్నికల కమిషన్ అధికారికంగా "కత్తెర" గుర్తును కేటాయించడం పార్టీకి ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు, ఉద్యమ నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతమై ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించుకుంటోందని ఆయన అన్నారు. కత్తెర గుర్తు ప్రజల జీవితాల్లోని అన్యాయాలను కత్తిరించి, సమానత్వం--న్యాయాన్ని నెలకొల్పే శక్తివంతమైన ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అదేవిధంగా సంక్రాంతి పండుగల సందర్భంగా ప్రజలందరికీ బోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రైతులు, కూలీలు, పేదలు, బీసీలు, దళితులు, ఆదివాసీలు సుఖసంతోషాలతో జీవించే తెలంగాణ సాధనకే తెలంగాణ రాజ్యాధికార పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో కత్తెర గుర్తుతో ప్రజల ముందుకు వెళ్లి, ప్రజా సమస్యలపై నిర్భయంగా పోరాడుతూ తెలంగాణలో నిజమైన ప్రజా పాలన తీసుకువస్తామని వట్టే జానయ్య యాదవ్ గారు ధీమా వ్యక్తం చేశారు

## భర్త చేసిన అప్పుల కోసం దొంగతనాలకు పాల్పడుతున్న భార్య



**వలిగొండ జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** భర్త చేసిన అప్పులను తీర్చేందుకు దొంగతనాలకు పాల్పడుతున్న భార్య సంఘటన హైదరాబాదులో జరిగింది. భర్త చేసిన 5 లక్షల అప్పులు తీర్చేందుకు ఓ మహిళ దొంగతనానికి పాల్పడింది. బీటెక్ చదివి సాఫ్ట్వేర్ ఉద్యోగం చేసిన అనితారెడ్డి తన భర్త రాజేష్ చేసిన అప్పుల బాధతో ఇంతటి దారుణమైన నిర్ణయానికి పాల్పడింది. మియాపూర్ లోని ఒక ప్రాంతంలో బాధితుల మెడలో మంగళసూత్రాన్ని, నల్లపూసల గొలుసులను దొంగిలించే ప్రయత్నం చేసింది. బాధితురాలు కేకలు వేయడంతో అర తులం నల్లపూసల గొలుసుతో నిందితురాలు పారిపోయింది. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు అనితారెడ్డిని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.....

# దానిమ్మ పండు కాదండోయ్.. ఆకులతో బోలెడు లాభాలు







దానిమ్మ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. ముఖ్యంగా రక్త హీనత సమస్యతో బాధపడుతున్నవారికి ఇది బెస్ట్. దానిమ్మ పండు హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగు పరుస్తుంది. అంతే కాకుండా దీనిని ప్రతి రోజూ తినడం వలన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అయితే చాలా మంది దానిమ్మ పండుతోనే చాలా ప్రయోజనాలు అనుకుంటారు. కానీ అలా అనుకుంటే పప్పులో కాలు వేసినట్లేనంట. దానిమ్మపండుతో కంటే ఆకులతో బోలెడు ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. అవి ఏవో ఇప్పుడు తెలుసుకుందాం. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు.

**1 / 5**

దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట. దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట.

**2 / 5**

అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట. అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట.

**3 / 5**

అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట. అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట.

**4 / 5**

వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు) వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు)

# ఈ టీ తాగితే పళ్లు పుచ్చిపోవు బ్యాక్టీరియా కూడా పారిపోతుంది



మన నోటి ఆరోగ్యం అనేది మన శరీర ఆరోగ్యం ఎంత బాగుందో చెప్పే అద్దం లాంటిది. నోరు శుభ్రంగా లేకపోతే పళ్ళ సమస్యలే కాకుండా.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె జబ్బులు, షుగర్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది. అందుకే నోటిని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మంచి ఆహారం కూడా తినాలి. కింద చెప్పిన పదార్థాలను రోజూ మీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు బలంగా ఉండటమే కాకుండా చిగుళ్ళను కూడా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. పాలు, పెరుగు, జున్ను వంటి పాల పదార్థాలలో కాల్షియం, ఫాస్పరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పళ్ళ పై ఉండే ఎనామెల్ అనే బలమైన పొరను గట్టిగా చేస్తాయి. దాంతో పళ్ళు బలంగా తయారవుతాయి. రోజూ ఒక కప్పు పాలు లేదా పెరుగు తీసుకోవడం ద్వారా పళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. యాపిల్, జామపండు, క్యారెట్ లాంటి పండ్లను నమలడం వల్ల నోటి లోపల ఉండే చెడు బ్యాక్టీరియాను తొలగించవచ్చు. ఇవి కేవలం పళ్ళకు మాత్రమే కాకుండా.. చిగుళ్ళకు కూడా మంచి చేస్తాయి. ఈ పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల చిగుళ్ళ నుండి రక్తం కారడం, చిగుళ్ళలో మలినాలు చేరడం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూర, బచ్చలికూర, కాలే వంటి ఆకుకూరలలో విటమిన్ %ూ%, విటమిన్ కాల్షియం, ఫోలేట్ వంటి పోషకాలు చాలా ఉంటాయి. ఇవి చిగుళ్ళకు అవసరమైన పోషకాలను అందించి ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడతాయి. ఆకుకూరలను రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల నోటి దుర్వాసన కూడా తగ్గుతుంది. గ్రీన్ టీలో కాటెచిన్స్ అనే సహజ రసాయనాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియాను అడ్డుకుంటాయి, వాపులను తగ్గిస్తాయి. నోటి లోపల ఏర్పడే చిగుళ్ళ వాపు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ప్రతి రోజు ఒకసారి గ్రీన్ టీ తాగడం వల్ల పళ్ళు పుచ్చిపోకుండా కాపాడుకోవచ్చు. బాదం, జీడిపప్పు, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ మాత్రమే కాకుండా.. నువ్వులు, శనగలు వంటి విత్తనాలు కూడా కాల్షియం, ప్రొటీన్లతో నిండి ఉంటాయి. ఇవి పళ్ళ కణాలను బలంగా చేయడంతో పాటు, శక్తిని కూడా ఇస్తాయి. పళ్ళ మీద పేరుకుపోయే మలినాలను శుభ్రం చేయడానికి కూడా సహాయపడతాయి. సాల్మన్, మాకెరెల్ వంటి చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చిగుళ్ళలో ఏర్పడే వాపును తగ్గించే సహజ ఔషధం లాగా పనిచేస్తాయి. పళ్ళ నొప్పులు, ఇన్ఫెక్షన్లను దూరం చేయడంలో ఇవి సహాయపడతాయి. నోటి ఆరోగ్యం బాగుండాలంటే కేవలం బ్రష్ చేయడం, మౌత్ వాష్ వాడటంతో సరిపోదు. మంచి ఆహారపు అలవాట్లు కూడా చాలా ముఖ్యమైనవి. పైన చెప్పిన పదార్థాలను వీలైనంత వరకు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు ఆరోగ్యంగా, బలంగా ఉంటాయి.

# అబ్బాయిలకు త్వరగా బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా ఈ చిన్న తప్పులే కారణం..



అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం.. జుట్టు సమస్యలు అమ్మాయిలకు మాత్రమేకాదు అబ్బాయిలకు కూడా వస్తాయి. నిజం చెప్పాలంటే.. అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం. వీటికి షాంపూ లేదా నూనె రాయడం చేస్తే సరిపోదు. జుట్టు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. జుట్టులో తేమను నిర్వహించడానికి, పొడిబారడాన్ని తొలగించడానికి కొన్ని సహజ నివారణలను ఉపయోగించాలి. ఇది పొడి జుట్టును వదిలించుకోవడమే కాకుండా చుండ్రు వంటి సమస్యలను క్రమంగా నయం చేస్తుంది. దీని కోసం మీకు ఖరీదైన సెలూన్ చికిత్సలు తీసుకోవల్సిన అవసరం లేదు. ఇంట్లో ఈ కింది సింపుల్ చిట్కాలు ట్రై చేయండి.. మీకు ఉంగరాల జుట్టు ఉంటే.. అది పొడిబారడం త్వరగా జరుగుతుంది. ప్రతిరోజూ మీ జుట్టుకు షాంపూ చేయడం వల్ల జుట్టు నుంచి సహజ నూనెలు తొలగిపోతాయి. అందుకే వారానికి రెండుసార్లు మాత్రమే షాంపూ చేసి, మిగిలిన రోజుల్లో మీ జుట్టును నీటితో కడిగితే సరిపోతుంది. జుట్టును సూర్య కిరణాల నుండి రక్షించుకోవాలి. కిరణాలు చర్మాన్ని మాత్రమే కాకుండా జుట్టు బయటి పొరను కూడా దెబ్బతీస్తాయి. ఈ పొర జుట్టు తేమను అసురక్షితంగా ఉంచుతుంది. అందుకే బయటకు వెళ్ళేటప్పుడు టోపీ లేదా స్కార్ఫ్ ఉపయోగించాలి. తద్వారా మీ జుట్టు ఎండ నుంచి రక్షించబడుతుంది. ఉప్పు లేదా క్లోరిన్ కలిగిన నీరు వినియోగిస్తే.. అది నెమ్మదిగా జుట్టులోని తేమను తొలగిస్తుంది. దీని ప్రభావాలను తగ్గించడానికి, నిమ్మకాయ నీరు లేదా ఆపిల్ సైడర్ వెనిగర్ తో జుట్టును శుభ్రం చేసుకోవడం మంచిది. వేడి నీరు జుట్టును డ్రై అయ్యేలా చేస్తుంది. తల నుండి తేమను పీల్చుకుంటుంది. కాబట్టి మీ తల స్నానం చేయడానికి ఎల్లప్పుడూ చల్లని లేదా సాధారణ ఉష్ణోగ్రత కలిగిన నీటిని వాడటం మంచిది. ఇది జుట్టు మెరుపును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. షాంపూ ఉపయోగించిన తర్వాత జుట్టులో తేమను లాక్ చేయడానికి లీవ్-ఇన్ కండిషనర్ భలేగా పనిచేస్తుంది. దీన్ని జుట్టుకు అప్లై చేసి 20-30 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత నీటితో శుభ్రం చేసుకోండి. ఇది జుట్టు పెరుగుదలను ప్రేరేపించడం ప్రారంభిస్తుంది. పొడిబారడాన్ని తగ్గిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించాలని గుర్తుంచుకోండి.

# చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా ఈ సింపుల్ చిట్కాట్రై చేయండి

చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం.. నేటి కాలంలో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్యల్లో జుట్టు రాలడం ఒకటి. దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం లేదని బాధపడే వారికి నిపుణులు చక్కని పరిష్కారం చూపుతున్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా సులభమైన పద్ధతుల్లో ఇంటి వద్దనే వీటిని ట్రై చేయవచ్చు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**ఆహారం విషయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

నిజానికి, మనం తినే ఆహారం మన జుట్టు, చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. అందువల్ల చర్మం ఆరోగ్యంగా, తాజాగా, ప్రకాశవంతంగా కనిపించాలంటే, జుట్టు బలంగా, పొడవుగా అందంగా ఉండాలంటే పోషకాహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా ఆహారంలో విటమిన్ అధికంగా ఉండే గుడ్లు, పెరుగు వంటివి చేర్చుకోవాలి.

**ఆముదం నూనె**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు బయటి నుండి జుట్టును పోషించడానికి ఆముదం భలేగా పనిచేస్తుంది. ముందుగా ఓ చిన్న గిన్నెలో నాలుగు టేబుల్ స్పూన్ల ఆముదం నూనె తీసుకోవాలి. దానిలో కొన్ని మెంతులు వేసి బాగా మరిగించాలి. చల్లారాక రాత్రి పడుకునే ముందు ఈ నూనెను తలకు పట్టించాలి. మరుసటి రోజు ఉదయం షాంపూతో తలస్నానం చేయాలి. రాత్రిళ్లు ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం క్రమంగా తగ్గుతుంది. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా?



ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. . . అరగంట తర్వాత షాంపూతో తల స్నానం చేయాలి. ఇది తలపై కొత్త జుట్టు పెరగడానికి సహాయపడుతుంది.చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు.

# ఇవి తింటే ఫుల్ ఎనర్జీగా ఉంటారు..! అలసట ఎక్కడికో ఎగిరిపోతుంది..!



పుట్టగొడుగులు మన ఆరోగ్యాన్ని చాలా రకాలుగా బాగు చేయగల శక్తి ఉన్న సహజ ఆహార పదార్థాలు. వీటిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో మంచి ప్రయోజనాలు వస్తాయి. వీటిలో ఉండే ప్రత్యేక పోషకాలు శరీరాన్ని లోపలి నుంచి బలంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు మన రోగనిరోధక శక్తిని బలంగా చేస్తాయి. శరీరాన్ని హాని చేసే చెడు పదార్థాల నుండి కాపాడి, వ్యాధులను తట్టుకునే శక్తిని ఇస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే సహజ పోషకాలు శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. దీనివల్ల గుండెకు సంబంధించిన జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. బరువు తగ్గాలనుకునే వాళ్ళకు పుట్టగొడుగులు చాలా మంచివి. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అందుకే డైటింగ్ చేసేవాళ్ళు వీటిని తినడం మంచిది. ఇవి తిన్న తర్వాత తొందరగా ఆకలి వేయదు. తక్కువ ఆహార పదార్థాల్లో విటమిన్ %ణ% ఎక్కువగా ఉంటుంది. వాటిలో పుట్టగొడుగులు ఒకటి. ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. పుట్టగొడుగుల్లో విటమిన్ %దీ1, దీ2, దీ3, దీ5, దీ%6 వంటివి చాలా ఉంటాయి. వీటివల్ల శరీర శక్తి పెరిగి, అలసట తగ్గుతుంది. కొన్ని పరిశోధనల ప్రకారం.. పుట్టగొడుగుల్లో క్యాన్సర్ వ్యతిరేక గుణాలు ఉంటాయని భావిస్తున్నారు. ఇవి శరీర కణాలను కాపాడి క్యాన్సర్ రాకుండా నిరోధించగలవు. పుట్టగొడుగులు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. మెదడు ఆరోగ్యానికి మంచి పోషకాలు వీటిలో ఉన్నాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలంగా చేయడంలో ముఖ్యంగా పనిచేస్తాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందుకే షుగర్ ఉన్నవాళ్లకు ఇవి మంచివి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఫైబర్ తో పాటు సెలెనియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉండటం వల్ల పుట్టగొడుగులు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. చెడు పదార్థాలు బయటకు వెళ్లే ప్రక్రియను వేగంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే విటమిన్లు, మినరల్స్ వల్ల చర్మం ఆరోగ్యంగా కనిపిస్తుంది, జుట్టు అందంగా మెరుస్తుంది. పుట్టగొడుగులను రెగ్యులర్ గా ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి శక్తి, మనసుకు ప్రశాంతత, శరీరం శుభ్రంగా ఉండటం అన్నీ కలుగుతాయి. అయితే, శుభ్రంగా ఉంచిన, సరిగ్గా వండిన పుట్టగొడుగులనే తినడం మంచిది.

# క్యాలెండర్లను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**ఆలేరు జనవరి 14. (అఖండభూమి న్యూస్):** మకర సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో గల భారత్ నగర్లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాము అనిత మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఐలన్న క్యాలెండర్ను ఇంటింటికి పంపిణీ చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని వినియోగం చేసుకుంటున్నామని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎగ్గిడి శ్రీశైలం, ఎండి సలీం, పాము శివ, బాల్దే రాములు, చెడుదుప్ సురేందర్, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన పలువురు



**ఆలేరు జనవరి 14. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుక్కునున్న భోగి, సంక్రాంతి కనుమ పండుగలను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ అకాంక్ష యాదవ్, యాదగిరిగుట్ట డిఎస్పి శ్రీనివాస్ నాయుడు, ఆలేరు సిఐ యాలాద్రి, యాదగిరిగుట్ట సిఐ శంకర్ గౌడ్, ఆలేరు ఎస్సై వినయ్ లు అన్నారు. మకర సంక్రాంతి సందర్భంగా ప్రజలు అన్ని రకాల రుగ్మతలకు దూరమై మెరుగైన జీవనాన్ని సాధించాలని కోరారు....

# బోగి మంటల్లో అందరి చెడు ఆలోచనలు పోవాలి

కాంగ్రెస్ చెడు ఆలోచనలు బోగి మంటల్లో మాడిపోవాలి : మాజీ మంత్రి జగదీష్రెడ్డి



**సూర్యాపేట, జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** రైతుల పంటల పండుగ సంక్రాంతి అని పతంగులతో చిన్నారులు, ముగ్గులతో మహిళలు మురిసే పండుగ సంక్రాంతి అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బోగి పండుగ సందర్భంగా పట్టణంలోని 9వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, 30వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు గాలి సాయి, 45వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు గండూరి క్రుపాకర్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బోగి వేడుకలను ప్రారంభించి అందరితో సరదగా గడిపి ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోగి మంటల్లో అందరి చెడు ఆలోచనలు తొలగిపోవాలని సిరి సంపదలతో ప్రతి ఇంటా వెలుగులు నిండాలన్నారు. చిన్నారులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ పతంగులు ఎగురవేయాలని, ప్రజలందరికి మరోమారు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ చెడు ఆలోచనలు బోగి మంటల్లో మాడిపోవాలి : రెండేళ్ళుగా రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పాలకుల చెడు ఆలోచనలు బోగి మంటల్లో మాడిపోవాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయి లేదన్నారు. ఆ పార్టీ పాలకుల తీరు ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ఉందన్నారు. రెండేళ్ళ పాలనలో ఆరాచకాలు, అక్రమాలు తప్ప చేసిందేమి లేదన్నారు. కాంగ్రెస్ మంత్రుల చెడు ఆలోచనలు కూడా బోగి మంటల్లో కాలిపోవాలని ఈ ఏడాది నుంచైనా మంచి పరిపాలన కొనసాగాలని ఆకాంక్షించారు. ఈఊ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మాజీ గ్రంథలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు గండూరి పావని క్రుపాకర్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు బత్తుల ఝాన్సీ రమేష్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ గోదా శ్రీనివాసుల కళ్యాణం

కళ్యాణం తిలకించేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు




**సూర్యాపేట, జనవరి 14 (అఖండ భూమి న్యూస్):** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం శ్రీ గోదా శ్రీనివాసుల స్వామి వార్ల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. శ్రీ గోదా శ్రీనివాస స్వామి వార్లకు కంకణాలు కట్టి వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్ల కళ్యాణ వేడుక నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం శ్రీగోదా దేవి రచించిన 10పాశురాలను పఠిస్తూ వారణ మాయిరం క్రతువు నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరీజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్రెడ్డి, ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, ఆలయ ఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అర్చకులు హరిచరణ్ ఆచార్యులు, సంకర్షణ్ ఆచార్యులతో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వికాస తరంగిణి భక్త బుందం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.